# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక



Visit TFAS Home Page http://www.tfas.net    November – December 2005

Telugu Fine Arts Society (TFAS)
c/o Dr. Ramakrishna Seethala
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550

PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick, NJ
08901

Return Service Requested

# Stone & Tile Outlet

**Warehouse Outlet - Factory Direct to You**

**Granite** **Marble** **Porcelain**
**Slate** **Ceramic** **Onyx**
**Travertine** **Tumbled Stones** **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers Free Estimates Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops Vanities Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

17 West Kincaid Drive, Princeton Junction, NJ 08550

# తెలుగు జ్యోతి

సంపుటి : 22 సంచిక : 6

నవంబరు - డిశంబరు 2005



**Board of Trustees**
**2004 & 2005**

**President**
*Dr. Ramakrishna Seethala*
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550
(609) 936- 9195
president@tfas.net

**Vice-President**
*Dr. Premanand Nandiwada*
15 Mocking Bird Ave.
Colts Neck, NJ 07722
(732) 683-0827
vicepresident@tfas.net

**Secretary**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-7705
secretary@tfas.net

**Treasurer**
*Dr. Rathnam Chaguturu*
3 Edith Court
Princeton Junction, NJ 08550
(609) 275-9521
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Janani Krishna*
(732) 957-0404
jananikrishna@comcast.net

**Youth Services**
*Mrs. Madhavi Vemuri*
(732) 251-4983
vemurisr@aol.com

**Membership Services**
*Mr. Pingali Subba Rao*
(973) 635-2467
membership@tfas.net

**IT Services**
*Mrs. Manju Bhargava*
(973) 983-0596
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Mr. Anantha Sudhaker Uppala-Production Support; Mrs. Radha Kasinadhuni-Essays & Community News; Syamala Dasika-Stories; Viadehi Sasidhar-Poems
**Editorial Committee:** Dr. Ramakrishna Seethala, Mrs. Manju Bhargava, Dr. Prasad Chodavarapu, Mr. Diwakar Peri, Dr.Pemmaraju Venugopala Rao.


## మా మాట

నాసలహా చదివి ప్రకటన (ad) పేజీలో సగం తెలుగు జ్యోతి రచనలకు వినియోగించడానికి అనుమతించినందుకు డా. శ్రీనివాసరావు గారికి (పేజీ 26), దామా వెంకయ్యా గారికి (పేజీలు 12, 16) మా ధన్యవాదాలు. ఈపేజీలపై "This space is sponsored by..." అని రాయడం వలన మీ ad విలువ పెరుగుతుందని మాఉద్దేశం. ఇటువంటి మరికొన్ని పేజీలుంటే బాగుంటుంది. మరికొందరు అనుమతిస్తారని ఆశిస్తున్నాము.

దీపావళి కార్యక్రమం, పునస్కారాలు, వచ్చిన కొన్ని ఇబ్బందుల గురించి తె.క.స. అద్యక్షులు రాశారు (పేజీ 5). పునస్కారాలు ఇచ్చే సమయంలో చాలమంది ఆడితోరియంలో లేకపోవడం గురించి చాల బాధ పడుతూ ఒకముఖ్య తె.క.స. సభ్యులు నాకు ఉత్తరం రాశారు. ఇది నిజమే! భోజనం ఆలస్యం అవడం, 'భోజన విరామం' కాకుండా చాలమంది భోజనాలకి వెళ్ళిపోవడం కడు శోచనీయమంటూ శీతాల రామకృష్ణ గారు కూడా రాశారు.

ఈసభ్యులు నాకు రాసిన ఉత్తరంలో చాల కార్యక్రమాలు బాగున్నా, కొన్ని 'అసభ్యంగా' ఉన్నాయని తమ అభిప్రాయం వ్యక్తపరిచారు.

కార్యక్రమాలు బాగున్నాయని, తమకు, పిల్లలకు పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అంటూ వచ్చిన ఎన్నో emails కూడాచూశాను. ఎటువంటి కార్యక్రమాల వలన మన సంస్కృతి ఈదేశంలో నిలబడుతుందో అన్నది పెద్ద ప్రశ్నకనుక ఈవిషయం మరోమామాటు చర్చిద్దాం. -- భావరాజు మూర్తి.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట -- | 3 |
| From the President -- | 5 |
| సహస్రచంద్రదర్శనం - జి.వి.ఆర్.కె. శర్మ | 7 |
| అమెరికా ఇల్లాలి ముచ్చట్లు - శ్యామల దశిక | 10 |
| పూర్మగాళ్ళా? ఆడాళ్ళా? వంగూరిరాఘవరావు | 11 |
| వచ్చేకాలం - యేలూరిపాటి ఆంజనేయశర్మ | 16 |
| గాల్లోఎగిరాకగానీ - నారాయణస్వామి | 17 |
| 'కృష్ణా' చతుశ్శతి - జి.వి.ఆర్.కె. శర్మ | 19 |
| మహిళామండలి - కొమరవోలుసరోజ | 26 |
| నరుడా!నరకాసురుడా! - సుదర్శన్ రాజ్ | 29 |
| నీకోసం - రాధిక శాస్త్రి | 31 |
| Membership - | 31 |
| TFAS Philanthropic Projects | 34 |
| నీవు ఊరెళ్ళినపుడు - వైదేహి శశిధర్ | 35 |
| కొయ్యదుంగలు -తమ్మినేని యదుకుల భూషణ్ | 35 |
| పురాణాల్లోపిట్టకథలు - కాశీనాథుని రాధ | 35 |
| పోతనభాగవతంలో... - శొంఠి శారదా పూర్ణ | 36 |


**ముఖచిత్రం:**
**మాధవి కాశీనాధుని**


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December



The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS

# *LIVINGSTON PEDIATRICS*



Health care needs of *infants, children and adolescents*
Your child's health needs are served quickly and appropriately

***RAMALAKSHMI YERRAMILLI, M.D., F.A.A.P***

**BOARD CERTIFIED IN PEDIATRICS (female doctor)**

**Providing specialized pediatric personal care for over 20 years**

***Affiliated with***

**ST. PETER'S UNIVERSITY HOSPITAL**
**ROBERT WOOD JOHNSON UNIVERSITY HOSPITAL**

***We Welcome New Patients***
***Evening, Daytime and Weekend hours available***

*345 Livingston Avenue*
*New Brunswick, NJ 08901*
*732-246-7171*
*www.livingstonpediatrics.com*

***Over 20 health care insurance plans accepted***
***Fully modernized office with the state of art diagnostic equipment***

*Multi lingual staff*
***(Telugu, Hindi, Gujarati, Spanish)***

# FROM THE PRESIDENT....

తెలుగు కళాసమితి సభ్యులకు నమస్కారములు.

మీఅందరికి నా తరఫున, మా కార్యవర్గం తరఫున క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ హాలిడే సీజన్ లో మీరందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఆనందంతో వుంటారని ఆశిస్తున్నాను. నెమ్మదిగా చలికాలం మొదలైంది. తగు జాగ్రత్తలు తీసుకొని ఈరాబోయే వింటర్ సీజన్ ఎంజాయ్ చెయ్యండి.

నవంబర్ 19న థామస్ గ్రోవర్ స్కూలులో తె.క.స. అడంబరంగా జరిపిన దీపావళి సంబరాల లో 600 మంది పైగా వచ్చి జయప్రదం చేసారు. ఈ ప్రోగ్రాంకు కాటరర్ 2గంటలు ఆలస్యంగా రావడంతో భోజన సదుపాయాలకు కొంచెం ఇబ్బందులు కలిగినా వచ్చిన అధితులు ఓర్పు ప్రదర్శించి ప్రోగ్రాంకు అంతరాయం కలుగకుండా ప్రోగ్రాం విజయవంతం గావించారు. ఈ ప్రోగ్రాంను విజయవంతంగా జరుగటానికి చాలాకష్టపడ్డ మా కార్యవర్గానికి నా ధన్యవాదాలు. ఈ దీపావళి ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు: గిరిజ, కవిత, షుష్మ, హిమలకు ధన్యవాదాలు. ప్రోగ్రాంను శుభోదయం డాన్స్‌తో ప్రారంభించినాక, చిన్నారుల పాటలు, నృత్యాల అనంతరం కారియోకితో పాటలు పాడారు.

తరువాత, వెస్టు విండ్సర్ మేయర్ **Shing-Fu Hsueh** స్వాగతం పలుకుతూ వర్క్‌లోను విద్యారంగంలోను ఇండియన్ కమ్యూనిటి చాలా కృషి చేస్తారని అభినందించారు. తరువాత ఛీఫ్ గెస్టు **Consulate General of India, Neelam Deo** గారు మాట్లాడుతూ పిల్లలు ప్రదర్శనలను కొనియాడారు. తెలుగు వారు ఐ.టి. రంగం లో బాగా సపోర్ట్ చేస్తున్నారని అభినందించారు. తెలుగు పడచులు వేసుకునే చీరలు, తెలుగు భాష చాల బాగుంటాయని అన్నారు. న్యూజెర్సీ లో కొన్ని రంగాలలో చాలా గొప్పగా కృషి చేస్తున్న మెంబర్స్‌ను తె.క.స. -వంశి -కిడాంబి రఘునాథ్ ఇంటర్నేషనల్ ఎవార్డులు నీలం దిఓగారు బహూకరించగా, తె.క.స అధ్యక్షులు, వంశి అధ్యక్షులు, వారిని శాలువ, దండలతో సత్కరించారు. భోజన విరామం ప్రకటించకుండానే చాలా మంది భోజనాలకు లైనులు కట్టటం వల్ల ముఖ్యఅథితులును వేదికమీద సత్కరించే సమయంలో తె.క.స. ఎవార్డులు యిచ్చే సమయంలో ఆడిటోరియంలో ఎక్కువ జనం లేకపోవడం కడు శోచనీయం.

ఎవార్డు గ్రహీతలు: **Appajosyula Satyanarayana** - Theatre Arts, **Cherukuri Satyam** - Science and Technology, **Chilumula Shanthi Kumar** - Telugu Cinema, **Devulapalli Sudha Sekhar** - Kuchipudi, Bharathanatyam and folk Dances, **Kauta Simanthini** - Carnatic Music (in absentia) , **Janani Krishna** - Social and Cultural Services, **Polepalle Sankara Rao** - Humanitarian Service, **Upendra Chivukula** - Community Service as NJ Assemblyman. అటు తరువాత కూచిపూడి, భరతనాట్యం, సినిమా పాటల నృత్యాలు ప్రదర్శించగా, కొంతమంది పాటలు పాడగా, మహేష్, శ్రీనివాస్‌లు పిజ్జా 2005 అనే కామిడీ స్కిట్ వేసారు. ప్రోగ్రాంలో ఫాల్గొన్న యువతీ యువకులు, బాలబాలికలు వారి టాలంటె అత్యఅత్భుతంగా ప్రదర్శించి అథితుల ప్రశంసలు పొందారు. టెన్నీస్ పోటీలలో విజేతలకు, పాల్గొన్న బాల బాలికలకు, మెన్స్‌కు ట్రోఫీలు అందచేసారు. బాలికల పోటీలలో గెలిచిన అమ్ము మండలపు, పది సంవత్సారాల లోపు బాలికలలో న్యూజెర్సీ స్టేట్ లో ప్రథమ రాంక్‌లో వుండడం మన తెలుగువారు గర్వించదగ్గ విషయం.

ఎప్పటిలాగే, **సంక్రాంతి సంబరాలు** బాలబాలికల ప్రోగ్రాంగా ఆదివారం జనవరి 15, 2006 న బ్రిడ్జివాటర్ వేంకటేశ్వర దేవాలయం ఆడిటోరియంలో మధ్యాహ్నం 3 నుంచి 7 వరకు జరుగనున్నది. ఇందులో పాల్గొనదలచుకున్న వారందరు వివరాలు **TFAS Web** లో వున్న ఫారం పూర్తి చేసి సకాలంలో పంపవలెను. **సంగీత మూర్తి త్రయం ఉత్సావాలు** శనివారం, మార్చి 18, 2006 న బ్రిడ్జివాటర్ వేంకటేశ్వర దేవాలయం అడిటోరియం లో ప్రొద్దుట 8 నుంచి 4 వరకు జరుగనున్నది. ఇందులో పాల్గొనదలచుకున్న వారందరు వివరాలు **TFAS Web** లో వున్న ఫారం పూర్తి చేసి సకాలంలో పంపవలెను.

మా కార్యవర్గం తె.క.స. భాధ్యత తీసుకొని వచ్చే ఏప్రిల్ నెలకు రెండు ఏళ్ళు అవుతుంది. అంటే, కొత్త ట్రస్టీలు సెలక్ట్ అయ్యే టైం అన్నమాట. ఈ తెలుగు జ్యోతి సంచికలో **Nomination form** ప్రచురించాము. ఉత్సాహము వున్న, అర్హులైన మెంబర్లు పూర్తిచేసి నామినేటింగ్ కమిటీ కి పంపవలెను. ట్రస్టీ జాబ్ వాలంటీరు పొజిషన్ మరియు భాధ్యతతో కూడినది. ట్రస్టీకు ఎక్కువ ఫ్రీటైం లేకపోతే మిగతా ట్రస్టీలపై భారం ఎక్కువ అవుతుంది. కాబట్టి నేను యిచ్చే సందేశం ఎమిటంటే, మీకు వృత్తి పరంగా టైం వుండి, అరోగ్యం బాగుండి, పిల్లల భాధ్యతలు పూర్తిఅయి వాలంటీరు వర్కు చెయ్యడం యింటరష్టు వుంటే అప్పుడు ట్రస్టీగా తె.క.స.కి సరైన సేవ చేయగల్గుతారు. నూతన సంవత్సర శుభాకాంక్షలతో

-- మీ మిత్రుడు, **రామకృష్ణ శీతాల**

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

## RAJEEV K. UPADYA, DMD

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***



## Srinivas S. Vasireddi M.D., FACP

**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

ఆచార్య శ్రీ వేమూరి వేంకట రామనాథం మహోదయులకు
సహస్ర చంద్ర దర్శనోత్సవ తరుణమున
గౌరవ పురస్సరమ్ముగా సమర్పించు పంచరత్నములు

---

వేమూరి వంశ తిలకా!
వేమాఱు నుతింతు వేల్పు వేంకటపతినిన్
రామున్ సుజన సనాథున్
ఓమగ మిమ్ములను మీ తనూద్భవ తతినిన్

'స్వాతంత్ర్య సిద్ధి' విఖ్యాతి 'రామాయణ స్మృతు'ల 'నందనము'ల అతులభక్తి
'కాదంబరి' శతక కందపు టందముల్ 'కృష్ణా' చతుశ్శృతి హృద్య ఫణితి
'చంద్రిక' సంయుక్త 'చంద్రరేఖ'ల సొంపు 'సన్నుతి' కృతి 'విరిసరుల' ఇంపు
'నాగార్జునుని కొండ' నాటకీయతయును 'ఆంధ్ర విద్యాలయ అనుభవములు'
పద్య కావ్య నాటక గేయ గద్య మెల్ల
తెల్లు గగనాన 'మెఱుపులై' తేజరిల్లు
అర్ధశాస్త్రపు గ్రంధమ్ము లాంగ్లమందు
తరతరాల విజ్ఞాన రత్నాల జాలు

కృష్ణా తీర నివాస పుణ్యమున మీ హృద్వీధి చెన్నారగా
నిష్ణాతత్వము విద్యలో కవితలో నింపార కన్నారు ; రో
చిష్ణు జ్ఞాన కవిత్వ యోగమున నిశ్చింతన్ మహావిష్ణు శ్రీ
కృష్ణుం గాంచెద రంతరంగ పునరావృత్తమ్ము లంతమ్ముగన్

స్వస్తి యగుత మీ భవితకు
స్వస్తి యగుత మీ ప్రశస్త వంశస్థులకున్
వాస్తవముగ మీ కీర్తికి
నాస్తి జరామరణ భయ మనశ్వరమగుతన్

వేయి చంద్రుల వెన్నెల వెల్లి మీదు
హృదయవీధుల విరిసి సంతృప్తి నొసగి
శత శరత్తుల భావి జీవితమునందు
దారి చూపుత మోక్షప్రదాయి యగుచు

- ఇతి శమ్ -

జి. వి. ఆర్ కె. శర్మ
బోస్టన్, మాసచూసెట్స్

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**




826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam


Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# సోల్ మేట్

శ్యామల దేవి దశిక, North Brunswick, NJ




"ఇదిగో వస్తున్నా" అన్నారు, అరగంటైనా పత్తా లేరుకదా! మీకు బయటకు వెళ్తే నేను అనేదాన్ని వున్నానని గుర్తుండదనుకుంటా! మన పెళ్ళే నప్పటినుంచి మీకోసం ఎదురు చూడ్డం నాకలవాటేగా! పెళ్ళి అయిన కొత్తల్లో పండగొస్తే మీరు ఎప్పుడొస్తారా అని దొంగచాటుగా ఎదురు చూసేదాన్ని! మీకు గుర్తుందో లేదో, ఈ దేశం వచ్చిన రోజుల్లో మీరు ఆఫీసు నుంచి ఇంటికి ఎప్పుడు వస్తారా అని ఒకటే ఎదురు చూస్తుండేదాన్ని. మాఇంట్లో నాపైన నలుగురు, నాకింద ముగ్గురితో పెరిగిన దాన్నేమో పొద్దున లేచినప్పటినుంచి నాకు మాట్లాడందే, పోట్లాడందే తోచేది కాదు. అలాంటి నన్ను అగ్గిపెట్టెలాంటి అపార్ట్‌మెంటులో నా ఖర్మానికి నన్ను వదిలేసి, మీపాటికి మీరు వెళ్ళిపోయేవారు. రోజంతా ఒక్కదాన్ని బిక్కుబిక్కుమంటూ ఉండేదాన్ని.

అందుకే వచ్చినకొత్తల్లో, ప్రతిరోజు సాయంకాలం అవగానే అపార్ట్‌మెంటు బయట మెట్లమీద కూర్చొని మీకోసం ఎదురు చూస్తుండేదాన్ని. ఓ రోజు మావాళ్ళందరూ గుర్తుకువచ్చి వున్నంట్టుండి ఏడుపొచ్చేసింది. ఇంతలో పక్కనే వుండే మిసెస్ బెన్సన్ కారుదిగి లోపలికెళ్ళబోతున్నదల్లా నాదగ్గరకొచ్చి "వాట్సరాంగ్" అంటూ భుజంమీద చెయ్యివేసి అడిగింది. ఆవిడని చూసి నా దుఖం ఇంకా ఎక్కువైంది. ఆ ఏడుపు, వెక్కిళ్ళ మధ్య వచ్చిరానీ ఇంగ్లీష్‌లో మీరింకా ఇంటికి రాలేదని, మావాళ్ళందరూ గుర్తువచ్చారని నా బెంగంతా వెళ్ళబోసుకున్నాను. ఆవిడ ఏమనుకొందో ఏమిటో అంతా విని మాట్లాడకుండా లోపలికెళ్ళిపోయింది. ఆరోజు రాత్రి ఇంటికివచ్చి అన్నం తినకుండా నామీద అలిగారు గుర్తుందా? నాకేంతెలుసు ఆవిడ పోలీసులకు ఫోన్ చేసి మీ ఆఫీసు అడ్రస్సు ఇచ్చిందని, వాళ్ళు మీదగ్గరకు వచ్చి సవాలక్షా ప్రశ్నలడిగారినీ? అవునూ నాకు తెలీక అడుగుతా మనిషన్నాక ఏడవకుండా ఎట్టా వుంటార్ట? అందులో ఆడవాళ్ళం అన్నాక ఎన్నోవుంటాయి. ఏదో సాటి ఆడది అడిగింది కదా అని నా బాధ చెప్పుకున్నాను.

ఆ మాత్రానికే పోలీసుల్ని పిలవాలా? అయినా ఆ పోలీసు వెధవకి ఆడదాని బాధేమిటో, పైగా అయిన వాళ్ళని వదిలి దేశం కాని దేశం వచ్చిన ఆడపిల్ల మనసేమిటో వాడికేం తెలుస్తుంది?

నేను రాకముందు ఫ్రెండు దగ్గరవుంటూ, కారులేకుండా గడిపిన మీరు నేనొస్తున్నానని వేరే అపార్ట్‌మెంటు, ఓ సెకెండు హాండ్ కారు తీసుకొన్నారు. ఇక్కడి ఖర్చు, ఇండియాలో బాధ్యతలూ పెరిగాయని చాలారోజులు మూన్‌లైట్ చేసారు. నేను నిద్దర లేవకుండానే మీరు పొద్దున్నే వెళ్ళిపోయేవారు. రోజూ సాయంకాలం వంటచేసి మీకోసం ఎదురు చూసేదాన్ని. "కీచు" మంటూ ఆగే మీ కారు చప్పుడు వినపడంగానే చెంగున కిటికీ దగ్గరకొచ్చి పైనుంచి చూసేదాన్ని! మిమ్మల్ని చూసిన మైకంలో మావాళ్ళను మర్చిపోయేదాన్ని! ఎంత ఆలస్యం అయినా భోంచేయ కుండా మీ కోసం కాచుక్కూర్చుంటానని కోప్పడేవారు గుర్తుందా? నాకోసమని శెలవు పెట్టి అక్కడికి, ఇక్కడికీ తిప్పేవారు. మన పెద్దవాళ్ళెవరూ మనల్ని చూడ్డంలేదన్న ధైర్యంతో చెట్టాపట్టా లేసుకొని తిరిగేవాళ్ళం!

ఇన్నేళ్ళలో ఈదేశంలో ఉన్న సుఖాల్ని, దర్జాలని అనుభవించాం. చిన్నప్పుడు కని, విని ఎరుగని ప్రదేశాలు, వింతలు ఎన్నో చూసాం. అలాగే ఈ 40 ఏళ్ళ దాంపత్య జీవితంలో మనకొచ్చిన బాధలు, ఎదుర్కొన్న సమస్యలు, పడ్డ తికమకలు అన్నీ ఇన్నీ కావు. పిల్లకాకులంగా వచ్చిన మనం ఇక్కడ నిలదొక్కుకోటానికి ఎంతో శ్రమ పడ్డాం. ఇక్కడ రెక్కలు ముక్కలు చేసుకొని ఇండియాలో మనవాళ్ళకు ఎంత సాయం చేసినా అపవాదులు, అసంతృప్తులు తప్పవని నేర్చుకొన్నాం. నా అన్నవాళ్ళు ఎవ్వరూ లేని రోజుల్లో హఠాత్తుగా నాకు జబ్బుచేసి నాలుగు నెలలు మంచంలో వున్నప్పుడు ముగ్గురు పిల్లల్తో మనం పడ్డ ఇబ్బంది ఎప్పటికీ మర్చిపోలేం. ఇక్కడ పుట్టిన మన పిల్లల్ని పెంచడానికి మన దేశవాళి పద్ధతులు, మన తెలివితేటలు ఎందుకూ పనికిరావని ఆలశ్యంగా తెలుసుకొన్నాం. పిల్లలు రక రకాల మనస్తత్వాలతో పెరిగి మనల్ని ముప్పుతిప్పలు పెట్టారు. మన ఓపికను పరీక్షించారు. కిందా మీదా పడి ఎలాగైతేనేం ఇద్దరం కలిసి ఈ సంసారాన్ని ఓ దోవకు తెచ్చాం. ఇన్నాళ్ళూ మీరు బయట కష్టపడితే, నేను ఇంట్లో శ్రమ పడ్డాను. ఇంట్లో ఎంత మందున్నా, పిల్లలతో సందడిగా వున్నా మీరు ఇంటికి ఎప్పుడు వస్తారాని ఎదురు చూసేదాన్ని. మిమ్మల్ని చూడగానే నాకు ఎక్కడ లేని ధైర్యం వస్తుంది. అందుకే అప్పటికీ, ఇప్పటికీ మీరు ఇంటికి వచ్చిన గుర్తుగా కారు ఆగిన శబ్దం అంటే నాకెంతో ఇష్టం! I like it because you are my soulmate!

# పూర్ మగాళ్ళా? పూర్ ఆడాళ్ళా?

-- వంగూరి రాఘవరావు

(ముందుగా మనవి: కవ్వించే కథకులుంటే కథ రక్తి కడుతుంది. సరదాగా సహ కలనం చేయడానికి ఉత్ప్రేరణ కలుగుతుంది. శ్రీమతి దశిక శ్యామలగారి రచన "పూర్ మగాళ్ళు" నాలో యీ ప్రేరణ కలిగించింది. ఇది ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. కాబట్టి ఎవరూ తప్పు పట్టరనే ఆశిస్తున్నాను.)

శ్యామలగారి శీర్షిక చదివేక "నిజమే, మగాళ్ళందరూ వుట్టి అమాయకులని" ఒప్పుకోక తప్పదు. అసలీ అమాయకత్వం అమెరికా వచ్చాక కాదు, పెళ్ళి చేసుకోవడంలోనే మొదలవుతుంది. చాలమంది అమ్మాయిలు తమకోసం తహతహలాడుతున్నారని భ్రమించి, మామగారు కాళ్ళు కడిగి కన్యాదానం చేసేసరికి తమకంటే ప్రయోజకులు లేరనుకొంటారు పూర్ మగాళ్ళు. ఈమధ్య ఒక స్వామీజీ husband కి తాత్పర్యం చక్కగా చెప్పారు. హిందీలో ఉచ్చారణ చేస్తే husband అల్లా "హస్ బంద్" అవుతుంది. అంటే నవ్వుకు నీళ్ళు వదులుకోమని. ఇంక సరే, అమెరికాకు వచ్చిన మగాళ్ళు అంతకన్నా అర్థాన్నం. వాళ్ళు నవ్వుకు నీళ్ళు వదులుకోవటమే కాదు, "నేనసలు ఎందుకన్నా పనికొస్తానా?" అనే అధైర్యం పట్టుకొంటుంది. అటు ఆఫీసులో ఉద్యోగ భయం, యిటు ఇంట్లో దెప్పిపోతల భయం. నిజమే, పూర్ మగాళ్ళు కాకపోతే మరేమిటి? పూరా పూరున్నరా?

అమెరికాలో పెళ్ళీడుకొచ్చిన ఆడపిల్లల తల్లుల్ని చూస్తుంటె శ్యామలగారి మాట మరింత రూఢి అవుతుంది. ఇండియాలో అయితే వాళ్ళ తండ్రులు నానా అవస్థపడి వాళ్ళని పువ్వుల్లో పెట్టుకొని పూజించే మొగుళ్ళని సంపాదించి పెట్టారు. మరి అమెరికాలోనో - మొగుడు పట్టించుకోడు, పిల్లలా చెప్పిన మాట వినరు. అటు ఇండియా పద్ధతి వదిలిపెట్టలేరు, ఇటు అమెరికా పద్ధతికి అలవాటు పడలేరు. ఆ నోటా యీ నోటా తెలిసిన సంబంధమల్లా పట్టువదలని విక్రమార్కునిలా ప్రయత్నిస్తూ ఉంటారు. గంటల తరబడి పెళ్ళికొడుకుల తల్లుల్తో వినయంగా కబుర్లు చెప్తారు. మధ్యమధ్యలో "మీరసలు పట్టించుకోవడం లేదని" మొగుడిమీద కసురు కొంటారు. ఇండియాలో పుట్టి పెరిగిన మగాళ్ళులా ఇక్కడ పుట్టిపెరిగిన మగాళ్ళు అంత వెర్రి వాళ్ళేం కాదు. అంత తేలికగా పెళ్ళి వుచ్చులో పడడానికి. పోనీ మగపిల్లల తల్లి తండ్రులు ఏమైనా ఉద్ధరించారా అంటే అదీ లేదు. ఏ మరోజాతి అమ్మాయినో తీసుకొచ్చి "ఇదుగో నీ కోడలు" అంటున్నారు. అంటే దీని తాత్పర్యం ఏమిటంటే వుట్టి మగాళ్ళే కాదు పూర్ మగాళ్ళు, తల్లితండ్రులు కూడా పూర్ తల్లితండ్రులే అంటే ఆడాళ్ళు కూడ పూర్ ఆడాళ్ళే.

ఇండియాలో మొగుడు అమెరికా వెళ్తున్నాడు, లేదా అమెరికా మొగుడు దొరికాడు అంటే ఎక్కడలేని గొప్పలూ వచ్చేస్తాయి ఆడవాళ్ళకి. మొగుడు అమెరికా వెళ్ళిపోయి ఎప్పుడు విమానం టిక్కట్టు పంపించేస్తాడా అని ఎదురు చూస్తారు. టిక్కట్టు వచ్చినదే తడవు, "టింగురంగా" అంటూ తయారై పోయి గుడ్డెద్దు వెనకాల పడినట్లు వచ్చేస్తారు పూర్ ఆడాళ్ళు. "గుడ్డెద్దు వెనకాల" అని ఎందుకు అన్నానంటే పూర్ మగాడు, గుడ్డెద్దు లాగానే వచ్చేస్తాడు కాబట్టి. పాపం అమెరికా వచ్చాక తెలిసొస్తుంది ఆడవాళ్ళకి - ఎన్ని కష్టాలో! ఇండియాలో ఉన్నంతకాలం అంట్లు తోమడానికి, ఇల్లు ఊడవడానికి పనివాళ్ళు, బట్టలు ఉతికి పెట్టి ఇస్త్రీ చేయడానికి చాకలివాళ్ళు ఉండేవాళ్ళు. ఇక్కడ వాళ్ళే అంట్లు తోముకోవాలి, వాళ్ళే ఇల్లు vaccum చేసుకోవాలి పూర్ ఆడాళ్ళు. మొగుడు మెత్తగా ఉంటే మొగుడి మీద పడేయడానికి చూస్తారనుకోండి. కానీ నా లాటి మొండివాడు, పని తప్పించుకు తిరిగేవాడు ఉన్నాడనుకోండి - ఇంతే సంగతులు.

ఇండియాలో హాయిగా మేడల్లోను, మిద్దెల్లోను జీవితం సాగించిన ఆడవాళ్ళు అమెరికా వచ్చిన వెంటనే ఏ ఒక బెడ్ రూము ఎపార్ట్‌మెంట్ లోనో సర్దుకోవాల్సివస్తుంది. అప్పటికే ఐదారేళ్ళ క్రితం వచ్చిన ఆడవాళ్ళు ఒలకబోసే గొప్పలకి, వాళ్ళిచ్చే అనవసరపు సలహాలకి ఏం చేయాలో తెలియక సతమతమై పోతూ ఉంటారు, పూర్ ఆడాళ్ళు. ఇండియాలో తమకంటే తక్కువ వాళ్ళు ఇక్కడకు వాళ్ళకంటే ముందు వచ్చి పెద్ద పెద్ద ఇళ్ళలో ఉన్నారనుకోండి, అంతే లోపల లోపల బాధ పడి పోతూ ఉంటారు. ఎప్పుడెప్పుడు అలా పెద్ద ఇళ్ళు కట్టేసుకుంటామా అని కలవరించి పోతారు. నా స్నేహితుడొకడు "నాకు చిన్న యిల్లు, చింత లేని కాపురం ఉంటే చాలని ఉందండి. కానీ మా ఆవిడ పదిమందిలో పలుకుబడి కావాలంటే మనకో పెద్దిల్లు ఉండాలి, తప్పదు అంటూ పెద్దిల్లు కొనిపించేసిందండి. ఇప్పుడు mortgage కట్టలేక చస్తున్నా" అంటూ వాపోయాడు, పూర్ మగాడు. ఇంకొక స్నేహితుడున్నాడు. "రాజుని చూసిన కళ్ళతో మొగుణ్ణి చూస్తే మొత్త బుద్ధయిందట, అలా ఉందండి నా బ్రతుకు" అని మొర పెట్టుకున్నాడు. అదేమంటే, "మొన్న

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES


మా స్నేహితుడింటికి వెళ్ళాం, వాడు నేను హైస్కూల్లో classmates ము లెండి. తను నా కంటే పదేళ్ళముందు వచ్చి స్థిరపడిపోయాడు. పైగా తను డాక్టరు, నేనింకా గ్రీన్‌కార్డు కోసం ఎదురు చూస్తున్న పూర్ సాఫ్ట్‌వేరు ప్రోగ్రామరిని" అన్నాడు. "మీరు పూర్ సాఫ్ట్‌వేరు ప్రోగ్రామరు కాదండి, శ్యామలగారన్నట్టు మీరు పూర్ మగాళ్ళు అంతే. అఫ్‌కోర్స్ మీ ఆవిడ పూర్ ఆడావిడనుకోండి" అన్నాను .

అమెరికా వచ్చేసి రథచక్రం గిరు గిరున తిప్పేద్దామని (car driving) తాపత్రయ పడుతూ ఉంటారు చాలమంది ఆడవాళ్ళు. ఏ టైరో పంక్చర్ అయి నడిరోడ్లో కారాగిపోతే కాళ్ళు చేతులు వణికిపోతాయి తప్పితే ఏంచేయాలో తెలియదు. మళ్ళీ అన్నిటికి మొగుడుండాలి పక్కన, పూర్ ఆడవాళ్ళు . అమెరికాలో ఆడవాళ్ళకి అన్ని పనులు తెలిసిన handyman లాంటి మొగుడు కావాలి. ఏ పనైనా సరిగా చేయలేకపోతే సరి, "అవటానికి ఇంజనీరు, గోడలో ఒక్క మేకైనా కొట్టలేరు" అంటూ సతాయింపు. ఒకసారి నా స్నేహితుని భార్య "రోజూ మా ఆయన కంటే నేను ముందు work కి వెళ్ళిపోతాను. నా కార్లో gas తక్కువగా ఉందని అనుమానంగా ఉంటే, మా ఆయన కారు తీసుకు పోతాను" అని నవ్వుతూ చెప్పింది. నిజమే, మగాళ్ళు ఉట్టి అమాయకులు. నేనయితే మరీ అమాయకుణ్ణి, నోట్లో వేలుపెడితే కొరకలేనంత అమాయకుణ్ణి. కావాలంటే పెట్టి చూడండి.

ఇంచక్కా మొగుడు సంపాదిస్తుంటే పిచ్చాపాటి చెప్పుకుంటూ హాయిగా ఇండియాలో సంసారం చేసుకోకుండా, నిలువెత్తు అప్పుల్లో మునిగిపోయి, మొగుడి జీతం సరిపోక తాము కూడ ఉద్యోగాలు చేస్తూ, అష్టకష్టాలు పడుతూ, పెళ్ళిళ్ళదగ్గరికి వచ్చేసరికి పెద్దవాళ్ళ మాట వినకుండా మొరాయించుకు కూర్చొనే పిల్లలతో వేగలేక ఎందుకొచ్చిన బాధలు చెప్పండి యీ అమెరికా వచ్చిన ఆడవాళ్ళకి? పూర్ ఆడవాళ్ళు కాకపోతే.

---

**Sanghamitra, Online Quarterly Magazine.**
**http://www.sanghamitra.org**

Dear Bhavaraju garu,

Nice talking to you today. With a motto of keeping our Telugu cousins read Telugu articles and encourage their kids to read Telugu stories and poems by which we can contribute something to next generation, this magazine is coming with Podupu kathalu, Saametalu, pada chadarangam, samasyalatoraNam, etc.

Your comments and suggestions are welcome.
- Sreenivasa Rao Ainapurapu, Saint Louis, MO

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

## DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation
**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*
**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions
**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*
**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers
**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards
**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- ☐ Affordable Quality Dental Care For Entire Family
- ☐ Special Courtesy For Patients Without Insurance
- ☐ Gentle Care for Sensitive Patients
- ☐ Personalized Care for All Ages
- ☐ Most Insurance Plans Accepted
- ☐ Senior Citizens Discount

**New Patients Welcome**

Emergency, Evening & Weekend Appointments Available

**609-275-9688**

*Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More*

## Elections for the Board of Trustees For the Term April 2006-March 2008

Applications are called for the 9 positions of the Board of Trustees of TELUGU FINE ARTS SOCIETY (TFAS), New Jersey, for the term – April 2006 – March 2008. The Board of trustees are the custodians of TFAS. The election process for the Board of Trustees involves two phases:

Phase 1: Election of Board of Trustees for 9 positions by the General Body

Phase 2: Election of the Trustees for various positions : President, Vice President, Secretary, Treasurer, Membership Services, Annual l Events, Community Services, IT Services, and Youth Services

- The Nominating Committee will conduct both phases of the election process.

*Requirements and qualifications for Trustees:*

- Any member with Two years of membership in good standing as of Nov 1, 2005
- Willingness to work for the good of TFAS

**Mail Nominations to:** The Chairman-Nominating Committee, Sri Bandaru V. Raja Rao, 43 Church lane, East Brunswick, NJ 08816, by Dec 15, 2005, Email: farmland012@yahoo.com

**Nominating Committee:** Sri Venkaiah Dama, Sri Bandaru V. Raja Rao and Sri Chalikonda Ramakrishna

### TELUGU FINE ARTS SOCIETY (TFAS), New Jersey
### CANDIDATE NOMINATION FORM FOR BOARD OF TRUSTEES FOR THE TERM APRIL 2006 – MARCH 2008

Please type or print the information:

| | |
|---|---|
| **Name of the Nominee** | Last Name First Name |
| Address: | |
| | |
| Telephone: | |
| | |
| **Name of the Proposer** | Last Name First Name |
| Address: | |
| | |
| Telephone: | |
| Signature & Date: | |
| | |
| **Name of the Seconder** | Last Name First Name |
| Address: | |
| | |
| Telephone: | |
| Signature & Date: | |

**I accept the nomination to the TFAS Trustee position. I have been a member in good standing for at least TWO YEARS by November 1, 2005.**

**Signature & Date**

| | |
|---|---|
| | |

**Timeline:**

Dec 5, 2005: Secretary to mail eligible members list to Chairman-Nominating Committee.

Jan 1, 2006: Nominations due, Jan 15, 2005: Last date for withdrawal

Jan 23, 2006: Mail ballots to members in good standing at least SIX MONTHS as of Nov 1, 2005 if elections are needed.

Feb 15, 2006: Return ballots.

Mar 1, 2006: Announce election results

Mar 18, 2006: Election of Office bearers

April 2006: New Trustees take charge at the Ugadi function conducted by the Outgoing Committee.

# VIJAYA CORALS

**East Brunswick, NJ**

**Ruby, Emerald, Sapphire, 22ct Jewelry**

**Best Quality Red Italian Coral strands, Roses,**

**Pink Coral Strands, Roses, Jades, Jade leaves**

**Pearls, Gold Stone, Garnets, Lapis etc.,**

**Fashion Jewelry –**

**Necklaces, Earrings, Bracelets & Pendants**

**CALL - VIJAYA**

**TEL: (732) 257 - 1576, Toll Free:1 800 711-1033**

**E-mail:** vijaya@vcorals.com

**Website: www.vcorals.com**




Try our delicious ***North Indian, South Indian, Royal Hyderabadi and Andhra Specialties***.
We serve both Vegetarian and Non-Vegetarian entrées.
**EVENT PLANNING & CATERING for Weddings, Graduations, Birthdays, etc.**

Ganges Authentic Indian Cuisine, 33 Princeton-Hightstown Road (Route 571)
*Princeton Junction, NJ 08550; Tel: (609) 750-1550; www.gangesonline.com*

THIS PAGE IS SPONSORED BY PROGRESSIVE REALTY PARTNERSHIP

# PROGRESSIVE REALTY PARTNERSHIP

**Dr. H. S. Gopalaswamy**
33 King Arthur Ct., New City, NY 10956
Phone: (845) 708-0011

**Mr. Venkaiah Dama**
143-02 45th Ave. Flushing, NY 11355
Phone: (718) 886-1034

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years

## వచ్చేకాలం (ఆచారాలు - ఆంతర్యాలు)

**- యేలూరిపాటి ఆంజనేయశర్మ**

పంచభూతాలు ఆకాశం, గాలి, అగ్ని, నీరు, మట్టి ఈ క్రమంలో ఏర్పడ్డాయని మనం అనుకున్నాం. ఇదే క్రమం మన పుట్టుకలోనూ కనిపిస్తుంది. ఈ భూమి పైకి మనం వచ్చేకాలంలో అంటే పుట్టేటప్పుడు తలతో బయటపడతాం. ఎదురుకాళ్ళతో పుట్టిన శ్రీ కృష్ణ పరమాత్మ వంటి కారణజన్ములు భూమిపై అవతరించిన సందర్భాలు వేరు. అలాగని జన్మలోపాలవల్ల ఎదురుకాళ్ళతో పుట్టిన ప్రతీవారూ శ్రీ కృష్ణుడంతటి వారు కాకపోవచ్చు. కృష్ణాంశ సంభూతులూ కావచ్చు. ఏమైనా తలతో ప్రారంభించిన జన్మ మనది. ఆకాశంనుండి, అంతరిక్షంనుండి వచ్చే అద్భుత తరంగాలను గ్రహిస్తూ వికసించే మెదడు తలలోనే ఉండటం, తలలోనే ఆలోచనలనందించే ఆ ఆకాశ సంబంధావయవమే మొదట పుట్టడం యాదృచ్ఛికం కాకపోవచ్చు (మెదడు మోకాల్లోనో, అరికాల్లోనో ఉన్నవారి సంగతి కాదిక్కడ). తల "ఎంటెనా" వంటిది. దానికి ఆకాశానికి అంటే అంతరిక్షానికి సంబంధం ఉంది. అది శరీర పైభాగంలోనే ఉంది. ఆకాశం తరువాత పుట్టిన (సృష్టి క్రమంలో) వాయు సంబంధ అవయవాలు ముక్కునుండి ఊపిరితిత్తుల వరకు మెదడు తరువాత క్రింది భాగంలో అమరి ఉన్నాయి. ఆ భాగాలే తరువాత బయట పడుతున్నాయి సృష్టిక్రమంలానే.

తరువాతిదైన అగ్ని సంబంధిత అవయవం కడుపు. పొట్టలోనే టెంపరేచర్ (అగ్ని) ఉండేది. మనిషి పోయేటప్పుడు కాళ్ళూ చేతులు చల్లబడతాయి ముందు. కాలేటప్పుడుకూడా ఆఖరున కాలేది కడుపే. (నీ అమ్మ కడుపు కాల - అన్న తిట్టు దగ్గర కడుపు అంటే సంతానం అనే అర్థం - అంటే నువ్వు చావాలి అని అర్థం). అందుకే చలికి చిక్కకుండా చివరలైన కాళ్ళు -చేతులు, చెవులు కప్పుకుంటామీదేశంలో.

దానికింద ఉంటూ, కడుపు తరువాత బయటపడే జలసంబంధ అవయవాలు విసర్జికావయవాలు లింగసూచకాలు. వాటికింద భూమికి చెందుతూ భూమిపై నడవటానికి ఉపయోగపడే కాళ్ళు ఆఖరున బయల్పడతాయి. మొత్తం మీద సృష్టిక్రమానికి శరీరావయవాలకు మనిషి పుట్టుకకు ఉన్న సంబంధం ఆశ్చర్యమే మరి! ఆకాశంలో అన్నీ ఉన్నట్లు బుర్రలోనే అన్నీ ఉన్నాయి. అన్ని అవయవాలకు నియంత్రణ (control) అక్కడే ఉంది. ప్రవర్తనా (function) అక్కడి నుండే ఉంది. అంతరిక్షంలో నుండి వచ్చే ఆలోచనలు శిఖాభాగంనుండి బయటపడతాయి. అందుకే గుర్తు రాకపోతే జెల్ల (డిప్ప) కొట్టినట్లు, మన ఆలోచనలను ఎదుటివారు గ్రహించటానికి నెత్తీనోరూ కొట్టుకొని చెప్తాం. ఇక్కడ నెత్తి అంటే నడినెత్తి కాదు, నుదురే కదా! మొత్తం మీద తెలివితేటలు ఆకాశానికి, అంతరిక్షానికి, అంతరిక్ష దేవతాశక్తులకు సంబంధించినవి. తల వాటికి స్థానం.

గాలికి సంబంధించిన ఊపిరితిత్తులేకాక రక్తాన్ని సరఫరా చేసే గుండె కూడా వాయు సంబంధావయవమే. సరఫరా అనేది వాయు ప్రేరణతో, తోపుడుతో జరుగుతుంది. శక్తి ప్రసారం ఆకాశ సంబంధమైతే, పదార్థప్రసరణం వాయు సంబంధితం.

కడుపులోని అగ్నే వైశ్వనరుడు. "అహం వైశ్వనరోభూత్వా----- " అంటూ భగవంతుడు ప్రాణాపాన సమాయుక్తుడనై నాలుగు రకాల (భక్ష్య, భోజ్య, బోష్య, లేహ్య) అన్నాన్ని వండుతానన్నాడు. అంటే మనమారగించిన అన్నాన్ని ఆరగింపచేస్తాడు. జీర్ణింపజేస్తాడు. విసర్జికావయవాల వివరణ అక్కర్లేదు. భూమికి పాదాలకు ఉండే నిత్య సంబంధమూ చెప్పక్కర్లేదు.

మొత్తం మీద పంచభూతాలూ మన శరీరంలోనే ఉన్నాయి. మన అవయవాల్లోనే ఉన్నాయి. అవి/వాటి శక్తులు పంచ మహాభూతాల్లో తిరిగి కలిసి పోవుటే పంచత్వం (మరణం). తిరిగి అంశికమైతే పుట్టుక. వచ్చేకాలం.

---

## గాల్లో ఎగిరాక గానీ

- నారాయణస్వామి

తీరా గాల్లో
ఎగరడం ప్రారంభించాక గానీ

భూమ్మీద ఏమి
వదిలి వచ్చామో
తెలియదు

నేల మీద తిరుగుతున్నంత సేపూ
ఏమి పోగొట్టుకుంటున్నామో
సోయి ఉండదు

విమానం లోహపు రెక్కలార్చుకుని
రాక్షస యంత్రాల నోరు తెరచి
వీడ్కోళ్ళ చివరి ఆనవాళ్ళను
మింగేసాక గానీ

మూసుకున్న కనురెప్పల
వెనుక
చూడలేక పోయిన దృశ్యం
అగపడదు

చుట్టూ స్పృశించలేని
నీలి పొర
దిగులుగా వ్యాపిస్తే గానీ

వణుకుతున్న చేతులతో
ముఖాన్ని తడిమిన
మట్టి ఆత్మీయత
అర్థం కాదు

మనది కాని
ఒక శబ్ద ప్రపంచం
మన భాష అయ్యాక

పోగొట్టుకున్న
పలకరింపుల ఆర్తి వెనుక
అనుబంధాల గాఢదికత
వినబడదు.

ఎన్ని ముఖాల చిరునవ్వులు
ఎన్ని చేతుల స్పర్శలు
ఎన్ని కంఠ స్వరాల ఆర్ద్రతలు

దేన్నీ సంభాషించలేని
'హలో' లుగా ముగిసి పోయాయో

చేతుల్లోంచి
చివరిగా జారి పోయిన
ఇసుక రేణువు గరుగ్గా తగిలినప్పుడు
కానీ తెలియలేదు

ఇప్పుడు అంతా మాయమైనట్టే
ఉంటుంది

అన్నీ కనబడకుండా పోయినట్టే
ఉంటాయి

మళ్ళీ మఖమల్ తెరలు
గర గర లాడుతూ
పైకి లేచినప్పుడు గానీ
అర్థం కాదు
నాటకం కొత్త అంకం మొదలైందని.

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

****************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

****************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

# 'కృష్ణా' చతుశ్శతి: ఒక సంస్పందన

- జి. వి. ఆర్. కె. శర్మ (బోష్టన్, మాసచూసెట్స్)

కదలించి, మనసు కరగించేదే నాలుగు కాలాల పాటు నిలిచే కవిత. ఆ కదలించే, కరగించే భావతీవ్రతకు కారణం నవరసాల్లో ఏదైనా కావచ్చు; కావలసినది రసాత్మకమైన తన్మయత. తజ్జనితమే గణనీయమూ, స్మరణీయమూ అగు సుకవిత. నవరసాల్లో కూడా శోకరసమే మొట్టమొదటి ('మానిషాద') శ్లోకానికి కారణభూతమైంది. తెలుగు సాహిత్యంలో కూడా పోతనగారి గజేంద్రుడు 'లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె' అని మొరపెట్టినా, అల్లసాని పెద్దన కృష్ణరాయ నిర్యాణానంతరం 'బ్రతికియున్నాడ జీవచ్ఛవంబనగుచు' అని వాపోయినా, కంకంటి పాపరాజు గారి సీతమ్మ 'ఇంత విపదంబుధి నేకరణిన్ తరింతు? నే యనువున నీ ప్రతిక్షణ మహాయుగముల్ క్రమియింతు' నని విలపించినా, శోకరసాత్మక వివశత్వం వలననే.

శతసహస్రపద్యసంభరితమైన ఆంధ్రకావ్యప్రపంచంలో క్వాచిత్కంగా గోచరించే రసగుళికలు శతకసాహిత్యంలో తరచు తారసిల్లుతవి. దీనికి కారణం శతకసాహిత్యపు విలక్షణమైన సంవిధానము: ఆత్మావలంబనమైన భావన కల్గి, ఆత్మవేదనగాని, నివేదన గాని మూలాధారమై, నిర్దిష్టమైన కథనమనావశ్యకమై, సాధారణముగా ఇష్టదైవసంబోధన (మకుటము) పద్యాంతమందు గల ప్రత్యేక ప్రక్రియ. ఇట్టి సంప్రదాయాన్ని సంతరించుకొని, తీవ్ర భావస్ఫోరకములై హృదయంగమము లైనందుననే ధూర్జటి కాళహస్తీశ్వర, రామదాసు దాశరధి శతక వృత్తములకూ, వేమన ఆటవెలదు లకూ ప్రజాబాహుళ్యమున అంత ప్రాచుర్యము.

ఆచార్య శ్రీరామనాథంగారి 'కృష్ణా' అను లఘు పద్య కావ్యం ఈ కోవకి చెందినది (పుటలలో ఇది లఘువని పించినా, పోడిమిలో గురుతరమైనది). 'నామనవి'లో వారే చెప్పినట్లు కృష్ణాభిధేయము గల కుమారుని హఠాన్మరణ సందర్భమున 'విచారం చెలమ వలె ఉబుకగా' ఆ అశ్రు తర్పణ నాలుగువందల అపురూపకందములై రూపొందిన స్మృతిగీతి; అసాధారణ విషాదచతుశ్శతి.

ఆ దుఃఖఘడియలలో పగిలిన గుండెలోతుల నుండి పద్యములుగా వెల్వడిన అశ్రుకణములు, 'విషాదాకృతులై ', 'ఇంతకు నింతై' ఆయన 'తలంపుదారులనెల్ల' నిండినవి.

ఆ కణము లలేఖ్య విషా
దాకృతులై నాతలంపు దారులనెల్లన్
ప్రాకుచు నింతకునింతిం
తై కొలువాయెన్ చతుశ్శతమ్ముగ కృష్ణా.

ఈకృతి చతుశ్శతపద్యభరితమైనా శ్రీరామనాథం గారి రచనా పాటవంవలనా, కందపద్యనిర్మాణకౌశలం వలనా, ఆద్యంతసమార్ద్రభావన వలనా, ఒకే ఊపులోచదివించింది. ఎద ఏరై పాఱే కందాలలో మౌలికములైన భావనలు, అలంకారములు, ఉపమానములు ఎన్నో ఉన్నాయి- అన్నీ రామనాథం గారి వేదనాభరిత శతకనిర్మాణానికి నికషములు. ఇవి ప్రతీ పుటలోనూ గోచరిస్తాయి. స్థలా భావం వలన కొన్నిమాత్రమే ఇక్కడ ఉదహరిస్తాను.

అన్నమన పరబ్రహ్మం
అన్నది నిర్వచనసరణి నద్భుతతమమే
అన్నమిటన్ సరియని బ్ర
హ్మాన్నను చేరంగ పయనమైతివి కృష్ణా.

అన్నమే జీవాత్మ; అన్నమే పరమాత్మ; 'అన్నం బ్రహ్మేతి వ్యజానాత్' అని కదా శ్రుతి. "ఇది నిజంగా అద్భుతమైన నిర్వచనం. అందుకే నువ్వు అన్నమిక్కడ సరి యని పర బ్రహ్మమును చేరడానికి వెళ్లిపోయావు." 'అన్నమిటన్ సరి' యన్నలోకోక్తి "నూకలు చెల్లిపోయాయి" అన్నవాడుకకి తత్సమరూపము; పరబ్రహ్మమును చేరు నెపము.

కన్నీరు సిరాయై నా
ఖిన్నత యక్షరములగుచు ఖేదమె రసమై
నిన్నితివృత్తము సేయు వి
పన్నత దుస్స్వప్నమేదొ పంచెను కృష్ణా.

"ఎంతటి దుస్స్వప్నపు వైపరీత్యం కాకపోతే, ఖిన్నుడనైన నేను నా కన్నీటి సిరాతో నీ గాథ వ్రాసే ('ఇతివృత్తము సేయు') దుర్ఘటన సంభవిస్తుంది?" కన్నీటిజాలే అక్షరమాల ఐన స్మరణీయపద్యమిది.

ఎంతయు పెంచికొనిన భవ
తంతువులు పుటుక్కు త్రెంచి ధర వదలిన నీ
తంతే పాఠమగును నా
అంతిమ పదచలనరయమునందున కృష్ణా.

"ఇంతలా పెంచికొన్న బంధాల్ని ఇట్టే త్రెంచికొని ఈ భూమి వదిలేశావు. ఈ చరమదశలో నీ జీవితసరణే నాకు పాఠం!" శోకాబ్ధిలో మునిగి ఉన్న తండ్రి "నీ తంతే పాఠమగును" అనుకొనుటకు ఎంత సంయమనం కావాలి! అనాయాసేన మరణం, వినా దైన్యేన జీవనం" అని కదా ఆర్యోక్తి. చిన్ని మనుమరాలు మేఘ్నాను గురించిన కందం:-

ఉప్పొంగితి నీ ముద్దుల
కుప్పను మేఘ్నాను గుండెకున్ చేర్చుచు నీ
మెప్పుల యుడుకున నీవే
కప్పురమైనావు పాప కనలగ కృష్ణా.

-ఎంత బాధాయుతమైనది! మెప్పుల వెచ్చదనంలో తానే కర్పూరమై హరించుక పోయాడట తండ్రి, పాపేమో కనలిపోయినదట!!

"మేఘ్నా"లోనిదే మరొకటి: ఇది మామూలు భావనకి అతీతమై స్పృశింపలేని విషాదగాథ, -పరామృశింపలేని దయనీయగాథ:-

ఱెక్కల కింకను నోచని
పక్కినిసుగు రక్షకొరకు ప్రక్కనె ఖగముల్

నక్కినది కనగ, దక్కియు
దక్కని మాసుకము మదిని తట్టును కృష్ణా.

"పాపము, ఱెక్కలింకా రాని పిల్ల (నిసుగు) రక్షణ కోసం ప్రక్కనే పిట్టలు నక్కి ఉంటాయి. వాటిని చూస్తే మా దక్కియు (మేఘ్నా) దక్కని సుకము(కృష్ణ) జ్ఞాపకం వస్తుంది"- అది కూడా వికృతి యైన సుఖం! హృదయవిదారకమైన నిత్యసత్యాన్ని తెలిపే మరియొక అసదృశమైన కందము:-

మమత యొక పాము; మేలి స్వ
రము మెలికలలోన పడగలాడించుచు స
ర్పము చిటుకని ఏనాడో వి
సము కోఱల గ్రుచ్చు నూదు సామినె కృష్ణా.

- తండ్రీ కొడుకు లిర్వురూ మమతాసర్పదష్టు లైనారు; ఒకరున్నారు, ఒకరు లేరు. "సంసార సర్పవిష దుష్ట భయోగ్రతీవ్ర దంష్ట్రాకరాళ విషదగ్ధ వినష్టమూర్తే" అని కదా ఆక్రోశించారు ఆదిశంకరులు.

"ఋతువుల గతి" లో ఋతుషట్క పరిణామములను, తదావిర్భూత హృదయస్పందన సరణిని రామనాథం గారు వర్ణించిన తీరు అపురూపము, అనితరసాధ్యము:

అసలే గ్రీష్మము, భాను
ప్రసారతీక్ష్ణతకు మేను వడలెను; పైగా
విసిరినటు లెవరో పడెను శి
రసుపై నొక యశని, దుర్భరమ్ముగ కృష్ణా.

"అసలే మండు వేసగి; మేను వడలింది. తలపైన పిడుగు పడింది" (కృష్ణ పోయినది క్రిందటి వేసవిలో). ఇటువంటి దుర్భరావస్థలో కూడ ఆయన రసికహృదయం ప్రకృతి సౌందర్యానికి స్పందించింది. కాని విహ్వలమై, ఋతు శోభ చిత్తక్షోభ అయింది. -గ్రీష్మము దుఃఖతప్తము, వర్షా గమము అశ్రుభరితము, శరచ్చంద్రిక అడవి కాచిన వెన్నెల హేమంతము వ్యథా ధూమమయము, వాసంతపు వింత 'వంతలదొంతర'! అయినా, తనకు తానే సమాధానపడే ప్రయత్నం చేశారు:

ప్రకృతిని కల్గిన వెలితిని
ప్రకృతియె సరిదిద్దు కాలపరిణామములో

కాని, అంతలోనే ఖిన్నమనస్కులై -

వికలమగు మనసు తొల్లిటి
సుకమును కనుటెంతగా నసులభమొ కృష్ణా.

అని నిట్టూర్చారు. (గమనిక: పై కందం నడక తిక్కన్న గారి పోకడలో ఉంది: "తనువున విరిగిన యమ్ముల ననువున బుచ్చంగ వచ్చు నతినిష్ఠురతన్, మనమున నాటిన మాటలు విను మెన్ని యుపాయములను వెడలునె యధిపా!") - ఈ విధంగా ప్రతీ కందమూ రామనాథం గారి కన్నీటి కడలిలో పడి తడి తడిగా వెలువడినట్లుంటుంది. ప్రతీ దృశ్యమూ చెమ్మగిలిన కళ్లతో చూసినట్లు ఉంటుంది. ప్రకృతి లోని అన్ని అందాలు, పరిణామాలు దుఃఖవీచికలలో కదులుతూ కనబడతాయి.

అలాగని "కృష్ణా చతుశ్శతి" వ్యక్తిగతమనోవ్యథకి మాత్రమే పరిమితమైనది కాదు. దీనిలో సార్వకాలిక సత్యాలు, విశ్వజనీనభావనలు ఎన్నో ఉన్నాయి. కొన్ని ఉదాహరణలు:-

నియతియుత కాలపురుషుని
నియమమ్ముగ పంచభూతనిర్ణీతనటా
లయమిది, యే నిష్క్రమణ
మ్మె యంతిమమ్మగునొ పాత్ర లెఱుగరు కృష్ణా.

-"కాలపురుషుని ఆజ్ఞానుసారం పంచభూతాత్మకమైన పాత్రలు ఈ ప్రపంచ రంగస్థలం మీదికి వస్తూ పోతూ ఉంటారు. ఈ రాకపోకల్లో ఏనిష్క్రమణ ఆఖరుదో ఎవరికెఱుక?" ఇది షేక్స్పియర్ రచన--

All the world is a stage
And all the men and women merely players
They have their exits and entrances.

కన్న భావభరితమైన కందము; ఎంత షేక్స్పియర్ వంటి భావుకుని కయినా పంచభూతనిర్ణీత నటాలయ మ్మను ఆధ్యాత్మికభావన అనూహ్యము కదా!

గాలితుపానులు మంచులు
నేల తటస్థించు, నెచట, నెంతగనో శా
స్త్రాలెఱిగిన, తెల్పునె యే
వేళ పడునొ యెవరి తలనొ పిడుగులు కృష్ణా.

'హరికేన్ల' ఆఘాతం నుంచి పూర్తిగా తేరుకోని మనకు పై సత్యం తేటతెల్లం. ఇది బౌద్ధ 'ధమ్మపద' గాథ -

నిద్ర గూరిన పల్లెను నీటివరద
గట్లు తెగ కొట్టుకొనిపోవునట్లు, కర్మ
బద్ధ పుత్ర కళత్రాది బంధుజనుల
మిత్తి యొక నిమేషమున ముంచెత్తివైచు.

లోని ఉపదేశాన్ని సూటిగా చెప్పే ఘాటైన హెచ్చరిక. ఈ క్రింది పద్యం అసాధారణమైన ఉపమానంతో ఒకే క్షణంలో హృద్యము, హృదయశల్యము అయినది:

త్వరితముగా సాయంతన
మరుదెంచెడు వేళ ఱెక్కలవియుచు తనదౌ
తరువు దరి జేరు విహగ
మ్మెఱుగదు పసిగ్రుడ్డు గూబకెరయౌ కృష్ణా.

-"సాయంత్రం కాబోతోందని ఱెక్కలు కొట్టుకొంటూ వేగం చెట్టు చేరుకునే పక్షికి తన పసికూన గుడ్లగూబకి బలి అవుతుందని తెలియదుకదా!" ఈ చింతన త్యాగ రాజు గారి "- చుట్టి చుట్టి పక్షులెల్ల చెట్టు వెదకు రీతి భువిని (పట్టు లేక నీ పదములు పట్టుకొన్న నన్ను బ్రోవ కాలహరణమేలరా, హరీ)" అన్న కీర్తనను సుంత స్ఫురింపజేసినా, సందర్భోచిత ఉపమానంతో అంత కన్న లోతుగా పోయి గుండెల్ని పిండే "ఎఱుగదు పసిగ్రుడ్డు గూబ కెర" అని విలపింపజేసింది.

పై ఉదాహరణలన్నీ మహాకవుల భావన లోని సాదత్యాన్ని చూపించే టందుకే. ఆధునిక తెలుగు సాహిత్యంలో కూడా 'కృష్ణా' వంటి ఆత్మావిష్కార రచనమైన మాధవపెద్ది బుచ్చి సుందరరామశాస్త్రి గారి 'సతీస్మృతి' లో ఈ ఛాయలు గోచరిస్తాయి:

'నను వంచించెను గాని పాడు నరజన్మంబిచ్చి దైవంబు
మిం, టను బొఱింగల పిట్టనయి యున్నన్ నా బహిః
ప్రాణముం, డిన లోకంబునకట్టె నే నెగిరిపోనో ఎన్నడో!

ఇంక బా, ఱిన ఈ వ్యర్థ జీవనంబను ఎడారిన్ యాత్ర సాగింతునే?"
అన్న వృత్తంలోని నిస్పృహనీ, -రామనాథంగారి 'విమలాభ్ర ప్రదములలో, నెమళ్లు పింఛముల నెత్తి నృత్యము సేయన్, తమకమున కొట్టుకొని ప, క్షము లెగురని ఖగము నైతి గదరా' కృష్ణా! - అన్న కందం లోని ఖేదాన్నీ గమనిస్తే, నిర్వేదనోద్భూతమైన రచనలలోని పోలికలు తేటతెల్లం అవుతాయి.

మరొక భావన: ఖేదమనే వస్తువుని ఆర్ద్రీభూతమైన మనస్సనే చిత్రదర్శిని (కెలెడోస్కోప్) లో పెట్టి చూస్తే కనబడే దృశ్యవైవిధ్యమే 'కృష్ణా' చతుశ్శతి లోనూ తత్సమాన ఆత్మావిష్కార కవితల్లోనూ గోచరించేది. ఈ విధంగా 'కృష్ణా' కావ్యం అశ్రుకణాంకిత వైయక్తిక దుఃఖదర్పణం; అయినప్పటికీ దీనిలోని విశిష్టత ఇది ప్రతిఫలించే విశాల ఆధ్యాత్మిక దృక్పథం. ఈ భావ వైశాల్యపారీణత రామనాథంగారి మరో శతకకావ్యం 'కాదంబరి'లో కూడా కనబడుతుంది. కనుకనే, ఇట్టి దుర్భరవిషాదానుభవానికి గురియై, దుఃఖ వార్ధిలో తలమున్కలైనా, రామనాథం గారు -

ఈ నానావిధ జీవో
ద్యానములో లెక్కలేని అనుభవములలో
నేనెంత, కాలపురుషున
కేనొల్కెడు నశ్రుజలధి ఎంతది కృష్ణా.

అనే తాత్త్వికచింతనతో ఊరడిల్లే ప్రయత్నం చేశారు. ఇదివారి ప్రాజ్ఞతకూ, సాత్వికప్రకృతికీ ముకురప్రాయం. తదనుగుణంగానే కులశేఖరాళ్వార్లు చెప్పినట్లు 'కృష్ణ! త్వదీయ పదపంకజ పంజరాంత మద్యైవ మే విశతు మానసరాజహంసః' ('కృష్ణా! నా మనస్సనే రాజహంస ఇప్పుడే నీ పాదపద్మములనే పంజరంలో ప్రవేశించింది') అని రామనాథంగారు భావించారేమో, చతుశ్శతి చివరి పుటలు దైవానుగ్రహమునకై, దుఃఖోపశమనానికై, విశ్వ శాంతికై 'శ్రీకృష్ణ' 'సరస్వతి' స్తవములతో పూర్తిచేశారు.

వందలు మార్లుగ నీ పే
రుం దలపోసితిని మకుట రూపములో, నా
కుం దయ సేయుము శమనము
విదవు నాస్వాంత వికల వీధిని కృష్ణా!

రామనాథం గారి బృహత్కావ్యం 'స్వాతంత్ర్యసిద్ధి'లో నిండు భాగీరథిలా సాగిపోయే కవితా స్రవంతి 'కృష్ణా'లో ఉత్తుంగ శోక తరంగ విచలితమై, భావఝంఝూమారుత సముద్ధూతమై, వెల్లువయై పొటెంది. ఇందులో కరుణారస స్విన్నమై మనసు కరగించని కందము లేదు.

ఈ రసధుని ప్రవాహవేగంలో కొట్టుకొని పోయేటప్పుడు సేదతీర్చే హ్రదములు, తీరములు కూడ 'కృష్ణా'లో లేకపోలేదు:-'కృష్ణ' ('దౌత్యమునకు వృత్తిగ నొక ప్రత్యేకత') 'సరస్వతి' స్తవముల ('అత్త యొక చంచలాంఘ్రి') లోని భక్తిభావోన్మీలనములైన వ్యాజస్తుతులు, భాషోద్దీపనములైన సర్వగురు, సర్వలఘుకందములు, ఇత్యాదులు. ఈ సందర్భంలో 'సరస్వతి' స్తవంలో 'పోతనగారిని తలపింప జేసే ముచ్చటైన అంత్యప్రాస ముక్తాయింపు, వంపుల సొంపు చూపింపక తప్పదు:

శారద, జ్ఞానాంకుర వి
స్తారమ, పావిత్ర్య విభవ సంచిత కవితా
క్షీరమ, శాంత్యాకాంక్షా
స్ఫారమ, విశ్వాంతరంగ సారమ కృష్ణా.

ఇదే విధంగా 'కృష్ణా' చతుశ్శతి ప్రతీ పుటలోనూ ఆపి, ఆలోచింపజేసే హృద్యములైన పద్యములెన్నో! ఇట్టి పద్య నిర్మాణ వైవిధ్యం రామనాథంగారికే సాధ్యం; ఇది ఆంధ్ర భాషామతల్లికి అర్పించిత సుమహారవల్లి.

ఆచార్య రామనాథం గారు ఆర్థికశాస్త్ర నిపుణులు గా అంతర్జాతీయ సలహాదారుగా, బహుళాంగ్ల గ్రంథకర్తగా జగద్విఖ్యాతులు. సవ్య సాచిగా, కవితా కృషీవలులై కావ్యాలు, నాటకాలు, గేయాలు, వ్యాసాలు, అన్నింటి తోను తెలుగు సాహిత్యక్షేత్రాన్ని సుసంపన్నం చేశారు. అట్టి మహామనీషుల ఆత్మాశ్రయకావ్యమును సమీక్షింప బూనిన నా ధైర్యాన్ని అభిశంసించవలెనో, లేక ఇట్టి మహదవకాశమునకు అభినందించుకొనవలెనో తెలియదు. - ఏమైనా-

శాంతి యగుత మీ ఆత్మకు
దాంతియు భగ్నమ్ములౌ హృదంతరతతికిన్
చింత తొలంగుత భగవ
చ్చింతన చెలరేగి ఎల్ల దెసలను కృష్ణా.

- అని వారి శాంతి పాఠం తోనే ముగిస్తాను.

(Krishna Vemuri was the treasurer of TFAS for two terms 1988-89 and 1990-91. – Editor)



# TELUGU FINE ARTS SOCIETY

# తెలుగు కళా సమితి

# Sankranthi Celebrations

**On Sunday, January 15th 2006, 3-7 PM**

**(An Exclusive Children's Program)**

At Sri Venkateswara Temple Auditorium, Bridgewater, NJ

**Entry Donation: $10** (Participants & Children under 5 free)

**The completed registration forms from the participants should be received by January 6, 2006**

**Program**

3.00 PM - 3.30 PM : Registration
3.30 PM - 4.30 PM : Rangoli/ Poster/Telugu reading and writing Competitions ( for more details visit www.tfas.net)
3.30 PM - 6.30 PM : Performances by Children
Vocal (classical, folk and light music)
Dances (traditional, folk and movie)
Instrumental Music
Fancy dress Competition
Mono-action Competition
Poster Competition
Poem reading & writing Competitions

6.30 PM Light Dinner

***Elegibility: The parents of participant Kids should be TFAS members on or before January 15, 2006.***

All the participants in the events will be awarded Trophies.
Special Competition winners will also get Cash prizes.

For more information call

| | | | |
|---|---|---|---|
| **Dr. Ramakrishna Seethala** | 609 936-9195<br>609-933-3180 (cell) | **Mrs. Manju Bhargava** | 973 983-0596<br>973-715-8944 (cell) |
| **Dr. Rathnam Chaguturu** | 609 275-9521 | **Dr. Sunita Kanumuri** | 973 366-7705 |
| **Mrs. Madhavi Vemuri** | 732 251-4983 | **Mr. Subbarao Pingali** | 973 635-2467 |
| **Dr. Janani Krishna** | 732 957-0404 | **Mr. Sudhakar Rayapudi** | 973 208-8957<br>**973-886-1071 (cell)** |
| **Dr. Prem Nandiwada** | 732 683-0827 | | |

For more details please visit TFAS Home Page@ **http://www.tfas.net**

In the event of inclement weather, please visit www.tfas.net for details

**Telugu Fine Arts Society**
**Hindu Temple and Cultural Society of USA**
**in co-operation with**
**Telugu Cultural Center**
**Carnatic Music Association of North America**
***Cordially Invite You to Celebrate***

# *Sangeetha Murthythraya Celebrations*



**Saturday March 18, 2006**
**Sri Venkateswara Temple and Community Center**
**780 Old Farm Road, Bridgewater, NJ 08807**

The Organizing Committee requests the area music teachers, their students and music lovers to participate in our annual Trimurthy Day celebrations- a day-long festival of Carnatic music featuring the compositions of Sri Tyagaraja, Sri Muthuswamy Dikshitar and Sri Shyama Shastry. Participating teachers are requested to complete the application form available at www.tfas.net, and send it by email to **president@tfas.com by February 15th.** The organizing committee strongly encourages group renditions (vocal or instrumental) of the Trimurthy compositions. Individual performances are accommodated only if time permits. Since participation is limited to available time slots, priority is assigned by the application submission date.

To make the Trimurthy Day celebrations to be a little bit more fun, educational and interactive, we are again sponsoring "Poster Competitions" for the youth, ages between 8 and 18. The poster competition is **open to all the youth**, and is not limited just to the youth participating in the Trimurthy Day celebrations. The theme for the poster competition is "**Carnatic Music Personalities**". The personality (Composer, Musician-vocal or instrumental) one chooses is not limited to Tyagaraja, Syama Sastry or Dikshitar alone. The artist could be anyone who enriched/ contributed to Carnatic music in a meaningful way. They could either be contemporary or legendary (not living). Last Year participants should not repeat last year's posters.

**For Additional Details,**
**please call Munirathnam Chaguturu (rchaguturu@hotmail.com, 609-275-9521)**
**or visit www.tfas.net**

**Pediatric and Adolescent Care Associates**

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

Attending Pediatrician at:
Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# Bayshore Ophthalmology, LLC



**SUREKHA COLLUR, MD, FRCS**

Board Certified Ophthalmologist

Fellowship Trained in Glaucoma

*Introducing Our New Associate*

**CHRISTOPHER LUTZ, OD**

*Therapeutic Optometrist*

CATARACT • GLAUCOMA • EYELIDS

LASIK/PRK • MULTIFOCAL LENS IMPLANTS

Visit Our Onsite Optical Shop

Payment Plans for Lasik

Evening Hours and Saturdays

**www.bayshoreophthalmology.com**

**721 North Beers Street • Holmdel**

**(732) 264-6464**

**620 Shrewsbury Ave. • Tinton Falls**

**(732) 842-2288**

# This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

## SERVICES

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054


## మహిళామండలి

- కొమరవోలు సరోజ

ఈ రోజు మన మీటింగ్ యొక్క సందర్భం ఏమంటే..... ఈ మండలి ప్రారంభించి సరిగ్గా పది సంవత్సరాలైంది. కనుక ఈ రోజు మన సభ్యులందరూ కూడా ఏదో ఒక విషయం గురించి మట్లాడాలని మాకోరిక. ఏ ఒక్క అంశానికి పరిమితం కాదు ఎవరికి నచ్చిన టాపిక్ వారు మాట్లాడవచ్చు." ప్రెసిడెంట్ పంచాక్షరి చెప్పింది.

మొదట కిరణ్మయి లేచి స్టేజి మీదకు వెళ్ళి మైక్రో ఫోన్ సెట్ సరి చేసుకుని, మట్లాడటం ప్రారంభించింది. "మద్రాస్‌లో కంటే... మన హైదరాబాద్ లో జ్యూయిలరీ ఎక్కువ బాగుంటున్నదీ మధ్య.... మద్రాస్‌లో బాపాలాల్ లో డైమండ్లు బాగున్నప్పటికీ నాకైతే హైదరాబాదు మీనా జ్యూయిలర్స్‌లోనే నచ్చాయి. ఉమ్మడియార్స్‌లో రెండు లక్షలక్కొన్న డైమండ్ సెట్ కంటే... హైదరాబాద్‌లో తిరుమల జ్యూయిలర్స్‌లో యింకా నచ్చాయి......"

మంజుల మొదలు పెట్టింది. నాకైతే కుంభకోణం డైమండ్లు భలేగా నచ్చాయి. విజయవాడలో ఖజానాలోనూ, భామాలోనూ మరీ నచ్చే శాయి. నేను నావంకీలు, వజ్రాలూ కూడా అక్కడే చేయించుకున్నా.

వినాయిక చవితికి డైమండ్ల పాలవెల్లి చేయించాను. వరలక్ష్మి వ్రతానికి అమ్మవారికి డైమండ్ దుద్దులు, నెక్లెసూ, జడా చేయించి తెచ్చాను. వినాయకుడికి బంగారు పాలవెల్లి వెండిపాలవెల్లి కూడా తెచ్చాను. మన మెంబర్స్ఎవరికన్నా కావాలంటే షాపు నంబర్లిస్తాను .." అంటూనే అక్కడ బోర్డుమీద టీచర్ వ్రాసినట్లు నగల షాపుల టెలిఫోన్ నెంబర్లు వ్రాసింది.

ఈ సారి పల్లవి వంతు -- కంచి పట్టుచీరెల్లో ఇంతకు ముందు యింత వెరైటీ వుండేదికాదు. యిప్పుడెంత వెరైటీ, ఖరీదులు కూడా అంత ఎక్కువేం కాదు. ఫాన్సీ చీరలైతే యింక చెప్పనే అక్కర్లేదు. రసగుల్లా చీరెలు, గులాబ్‌జామ్ చీరెలు, ఐస్‌క్రీమ్ చీరెలు, ఫ్రిజ్ చీరెలు ఇలా ఎన్నో రకాలు జనాలకు జీతాలేమో పెరిగి పోయాయి. మీడియోకర్ ఫామ్లీస్ కూడా మహా ఎంజాయ్ చేస్తున్నారెండి.

కమల ఎక్కింది స్టేజ్. "అమెరికాలో పెళ్ళిళ్ళ గురించి చెప్పాలంటే నాకు చాలా ఇష్టం కానీ మెంబర్సందరూ మాట్లాడాలి కనుక క్లుప్తంగా చెబుతాను. ఇక్కడ అంటే అమెరికాలో పుట్టి పెరిగిన వారు వాళ్ళలాగే పుట్టి పెరిగిన వాళ్ళు కావాలనుకుంటున్నారు. అది సహజం కావచ్చు కానీ.... ఇండియాలో పిల్లలు (అమ్మాయిలూ, అబ్బాయిలూ) ఇక్కడి విషయాలన్నీ క్షుణ్ణంగా తెల్సుకుంటున్నారు. పది పదిహేనేళ్ళ క్రితంలా లేరు. టీవీ లవల్ల, కంప్యూటర్స్, ఇంటర్నెట్ మొదలైన మీడియావల్ల అమెరికాకి ఇండియాకీ మధ్య దూరం చాలా తగ్గినట్లు అని పిస్తుంది. అదీకాక సాఫ్ట్ వేర్ సరస్వతి పుణ్యమా అని ఆంధ్రా నుండి అమెరికాకు రాకపోకలు విజయవాడనుండి హైదరాబాద్‌కి ప్రయాణాలు చేసినట్లే.

అందువల్ల అవకాశాన్ని బట్టి ఇండియా పెళ్ళి కొడుకులనీ, పెళ్ళి కూతుళ్ళనీ తక్కువ అంచనా వేయకుండా చూడటం మాట్లాడటం కూడా చాలా అవసరమని నేను అనుకుంటున్నాను."

సత్యవాణిగారు మాట్లాడటానికి రెడీ అయ్యారు. "ఏమోగానీ! మనవాళ్ళు మనవాళ్ళని చేసుకున్న పెళ్ళిళ్ళకంటే నార్త్ ఇండియన్స్‌ని, అమెరికన్స్‌ని చేసుకున్న వాళ్ళకు చాలా హాయిగావుంది. అమెరికన్ అల్లుళ్ళయితే... బ్రహ్మాండంగా అమ్మాయిల్ని నెత్తిన పెట్టుకుని చూసుకుంటారు ఇంతవరకు నాకు తెలిసిన వాళ్ళందరూ అలాగే చూసుకుంటున్నారు, నేను కూడా చిన్నప్పుడే అమెరికా వచ్చివుంటే..తప్పకుండా అమెరికన్ నే చేసుకుని వుండేదాన్ని. వాళ్ళకున్న మర్యాదా, మాటతీరూ, మంచిని గుర్తించడం, సమయానికి తగినట్లు అభినందించటం, ఓర్పూ, సహనం! నాకు మళ్ళీ జన్మంటూ వుంటే అమెరికాలోనే పుట్టి పెరిగి, అమెరికన్నే చేసుకుని, యిక్కడే గిట్టాలనుంది. మాపిల్లలు ముగ్గురూ కూడా పాలోమంటూ ఇండియ్ వెళ్ళి చేసుకొచ్చారు. కానీ ఒక్కళ్ళూ ఇక్కడ వాళ్ళను చేసుకోలేదు. నాకోరిక తీరనూలేదు." గొంతు జీరబోయింది సత్యవాణికి.

"మనవాళ్ళు మనవాళ్ళని చేసుకుంటే...... అది చెయ్యలేదు, ఇది చెయ్యలేదు, ఇట్లాకాదు, అట్లాకాదు అనీ, మర్యాదలు చాలలేదనీ ఎన్నో వస్తున్నాయి. వేరే వాళ్ళను చేసుకుంటే అన్నింటికీ సర్దుకు పోతారు. ఏమ్మాత్రం ఎక్స్‌పెక్టేషన్సుండవు. ఇంక తెల్లకోడళ్ళైతే సరేసరి అడుగులకు మడుగులొత్తుతారు. అప్పుడప్పుడూ కల్సుకుంటూ.. ఐలౌ యూ, ఐలౌ యూఅంటూ కౌగలించుకుని, ముద్దులు పెట్టుకుంటూ. కానీ మన వాళ్ళను చేసుకుంటే అలా చాలటం లేదుగా పూజ, పునస్కారాలూ, పండగలూ, పబ్బాలూ, అన్నదమ్ములూ, అక్కచెల్లెళ్ళూ పెట్టుపోతలూ ఒకటేమిటి? తెల్లకోడళ్ళను ఏరకంగా ట్రీట్‌చేస్తున్నారో మన వాళ్ళని కూడా అదే రకంగా ట్రీట్ చేయటం అలవాటుచేసుకుంటే సమస్యలు చాలా వరకూ తగ్గుతాయి. ఇక్కడ చాలా మందికి తెల్ల అమెరికన్‌లా వుండాలి కానీ అమెరికన్ కాకూడదు. ఇండియనై వుండాలి కానీ సందర్భానుసారంగా మారుతూ వుండాలి. అంటే కొన్నిట్లోఅమెరికన్ లాగ, మరికొన్నిట్లో అచ్చమైన ఇండియన్ లాగా...." గోమతి చెప్పటం ముగించింది.

సర్వలక్ష్మి వేదిక మీద కెళ్ళింది. పెళ్ళిళ్ళ విషయాల్లో నాకిక్కడి పద్ధతులే బాగా నచ్చుతాయి. ముందుగా అబ్బాయీ, అమ్మాయీ వారివారి అభిప్రాయాలు తెల్సుకోవటం, వారికున్న బరువు బాధ్యతలూ, ఆశలూ, ఆశయాలూ, షేరింగూ, హాబీలూ. ఇల్లు ఎలా వుండాలి, ఏరకంగా ఖర్చుచేరుండాలి? పిల్లలెంతమందుండాలి? ఏం పేర్లు పెట్టాలి? ఇలాంటివన్నీను. ఈరోజుల్లో నూటికి తొంభయి శాతం ఇండియాలో కూడా ఇలాగే వుంటున్నారు. అందువల్ల పెళ్ళయి వెళ్ళాక ఆడపిల్లకి ఎలాంటి షాకులూ, సర్ ప్రైజులూ వుండవు. మాచెల్లెలికి పన్నెండేళ్ళ క్రితం పెళ్ళైంది. పెళ్ళికి ముందతనొక్కడే వుండేవాడు. ఈపిల్ల కాపరానికి వెళ్ళినప్పటినుండీ ఒక్కొక్క మరిదినీ, ఆడపడుచులనీ వంతులవారిగా వాళ్ళ దగ్గరుంచేవారు. అంతటితో ఆగితే సర్ ప్రైజేముంది... అలాచూశావ్. ఇలా చూశావ్. నావాళ్ళంటే గౌరవంలేదు అంటూ అతను రాచి రంపాన బెట్టాడు చివరకా బాధ భరించలేక, ఎవరితో చెప్పుకోనూలేక సరిగ్గా నాలుగేళ్ళ క్రిందట నిద్రమాత్రలు మింగి చనిపోయింది. ముసలివాళ్ళయిన మా అమ్మానాన్నలకు దాని పిల్లలిద్దరి బాధ్యత తప్పలేదు. అదే పెళ్ళికి ముందే అతను తన వాళ్ళందర్నీ తన ఇంట్లో వుంచుకుని తన భార్య ఏరకంగా సహకరించాలని కోరుకుంటున్నాడో వివరంగా చెప్పి వుంటే... ఆ సంబధం చేసుకున్నాకూడా అందుకు ప్రిపేర్డ్‌గా వుండేది మాచెల్లెలు." బరువుగా ఊపిరి తీసుకుని వేదిక దిగి తన సీట్లో కి వెళ్ళి కూర్చుంది సర్వలక్ష్మి.

సంగీత తన అభిప్రాయాలు చెప్పటం మొదలు పెట్టింది. "ఈరోజు ఈరకంగా కార్యక్రమం నిర్వహించటం చాలా బాగుంది. ప్రతి వ్యక్తీకూడా తమ లోచనలనూ, అభిప్రాయాలనూ ఇతరులతో పంచుకోవటం ఎంతైనా అవసరం. అది మాటల్లోకానీ, వ్రాతల్లోకానీ వ్యక్తం చేయటం చాలా ముఖ్యం. ఉద్యోగాలతో ఇంటి పన్లతో అందరూ బిజీగానే వుంటారు. అయినా కొంత సమయాన్ని అప్పుడప్పుడు దీనికి కేటాయిస్తే...... ఒకరి అభిప్రాయాలు ఇంకొకరికి తెల్సుకునే అవకాశం వస్తుంది. మంచిగా మట్లాడే మనుష్యులు లేక ఎంతోమంది వంటరిగా ఫీలవుతుంటారు. ఎంతటి గాయమైనా మంచి మాటలతో, ప్రేమతో తప్పక మానుతుంది. కనుక తరచుగా ఇలాంటి అవకాశం కల్పించగలిగితే వాళ్ళ హృదయాల్లో భారం దిగిపోయి నట్లుంటుంది. అందుకు ఏర్పాటు చేసే వేదికకే అభిప్రాయ వేదిక అని పేరు పెట్టవచ్చు. చీరలూ, నగల టాపిక్స్ వద్దని నేననటం లేదు. అవీ అవసరమే, ఏవిషయమైనా ఇతరులు వింటున్నారంటే... వక్తకు ఉత్సాహం వస్తుంది."

"టైమెక్కువ లేదు..... కానివ్వండి" చెప్పింది పంచాక్షరి. ముక్తి గొంతు సవరించుకుని కొద్దిగా మంచి నీళ్ళు తాగింది. మనందరం వారానికో, నెలకో దేవాలయాలకు వెళ్తూనే వుంటాం. వెళ్ళొద్దని నేననటం లేదు. కానీ నాఉద్దేశ్యంలో దేవుడు ప్రతి చోట వుంటాడు. దాహం వేసినప్పుడు మంచినీళ్ళు దేవుడే ఆకలి వేసినప్పుడు అన్నం దేవుడే సాధ్యమైనంత వరకూ ఎవ్వర్నీ నొప్పించకుండా చేతనైన సహాయం చేయటం. పిల్లలకు మన భాషాసంస్కృతి తెలియ చేయటం, పెద్దలను గౌరవించటం ఈ చర్యలన్నింటిలోనూ దేవుడున్నాడను కుంటాను నేను మనందరం దేవుడి గుడికి వెళ్ళి... దేవుడా నాకది కావాలీ ఇది కావాలీ అనుగ్రహించు, ప్రసాదించు అని అడుగుతాం. కానీ దేవుడా! నీకేం కావాలి? అని ఎవరం అడిగాం? భగవంతుడు అల్పసంతోషి, మనం కూడా ఆయన్ని చూసి అల్పసంతోషులుగా తృప్తిగా వుండాలనిపిస్తుంది.

చివరిగా మాట్లాడింది మాధవీలత. "అందరం పెద్దవాళ్ళ మవుతున్నాం. యిప్పటికి ఫరవాలేదు కానీ, ఇంకా ముందుముందు ఎలా వుంటుందో! పిల్లల దగ్గరుండటం కష్టం. వాళ్ళ పద్ధతులూ జీవన విధానం వేరు, మన తరం వేరు. వాళ్ళ తరం వేరు. అడుగడుక్కీ పెద్దవాళ్ళు హర్టవుతుంటే... ఎవరికీ బాగుండదు. అందువల్ల మనందరం బాగా పెద్ద వాళ్ళయ్యాక ఒకే బిల్డింగులో ఎవరి అపార్ట్‌మెంట్లలో వాళ్ళముంటూ ప్రతి రోజూ కల్సుకుంటే బాగుంటుంది. "

పంచాక్షరి, మిగతా సభ్యులూ మహిళామండలి పదవ వార్షికోత్సవం అని అందంగా వ్రాసివున్న స్ట్రాబెరీ ఛీజ్‌కేక్ ని కట్‌చేసి, తలా ఒక ముక్కా తిని, టీ తాగి తమతమ కార్ల దగ్గరకి నడిచారు. వాళ్ళందరి మనసుల్లోనూ ఇంకోళ్ళ అభిప్రాయాల గురించి ఆలోచనలు రకరకాలుగా వస్తున్నాయి. ఈసారి ఇంకా ముఖ్యమైన అంశాలేమైనా మాట్లాడాలి అనుకుంటున్నారు.


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

# నరుడా! నరకాసురుడా!

-డా. సుదర్శన్ రాజ్, టోరంటో, కెనడా

దీపావళి అనగానే నరక చతుర్దశి జ్ఞాపకమొస్తుంది. దీపాల వరుస, లేక దీపాలతోరణాలు, అదే దియ్యావళి, దీపావళి, దీవాలీ అని పర్యాయపదాలుగా వ్యవహరించబడుతోంది.

త్రేతాయుగంలో శ్రీరాముడు వనవాసం అయిన పిదప అయోధ్యానగరం వచ్చిన రోజున అయోధ్యానగరవాసులు పట్టణాన్నంతా దీపాలతో అలంకరించేరుట. ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు, సత్యభామా సమేతంగా నరకాసురవధకై తరలి నరకాసురుని బాణానికి గురియై తాత్కాలికంగా అపస్మారకం పొందడం, ఆతరుణంలో సత్యభామ బాణంవెయ్యడం నరకాసురుడు చనిపోవడం జరుగుతుంది. నరకుడు భూదేవి పుత్రుడు. తపస్సు చేసి బ్రహ్మ వద్ద నుంచి ఎన్నో వరాలు పొందాడు. అందులో ఒక వరం తన చావు తల్లి చేతిలో తప్ప మరెవ్వరి మూలాన జరగకూడదని. ఆవరం మూలాన స్వర్గ వాసుల (celestial beings)ని నానా హింసాపెట్టేవాడుట. ఈ రాక్షసగుణాలున్నా కాబట్టి నరకాసురుడయ్యాడు. స్వర్గవాసులంతా నరకాసురుని అత్యాచారలని అరికట్టమని శ్రీకృష్ణుని ప్రార్ధించేరు. శ్రీకృష్ణుడు జగన్నాటకసూత్రధారుడు. సత్యభామ భూదేవి అవతారం. నరకుని మరణం మాతృదేవీ సమానురాలైన సత్యభామ వల్ల జరిగింది. ఆ సంతోష సమయంలో ప్రతీవారూ దీపాలని వెలిగించి, మందు గుండు సామాను పేల్చి ఎంతో సంతోషంగా దీపావళి జరుపుకున్నారు. ఆ సంప్రదాయం కలియుగంలో కూడా వ్యాపించింది.

కలియుగంలో, ముఖ్యంగా పాశ్చాత్య దేశాలలో చాలా దీపావళులు జరుగుతాయి. కెనడాలో జూలై మొదటి తేదీ, మేనెలలో విక్టోరియా డే లాటివి దీపావళులే, క్రిష్టమస్ సంగతి చెప్పనక్కరేలేదు.

ఇలాగే కృతయుగంలో కూడా దీపావళీ జరిగే ఉంటుంది. దీపావళిలో గమ్మత్తేమిటంటే దీపాన్ని మరోవత్తికి అంటించి మరో దీపం వెలిగించడంలో మొదటి దీపమేమి తరిగిపోదు. అలాగే విద్యా దానం కూడాను. ఈ క్రింది శ్లోకాన్ని అర్థం చేసుకుంటే దీపావళిని బాగా అర్ధం చేసుకోవచ్చు. సూక్ష్మంగా చెప్పాలంటే పూర్ణత్వంలో కొంత తీసేసినా ఇంకా పూర్ణత్వం ఉందని. అంటే మనమంతా ఒకటి. భౌతికంగా కాక పోయినా ఆత్మంతా ఒక్కటని. "పూర్ణం, బహ్మాన్ , సత్యం"

"ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే
పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణమేవవషిశ్యతే
ఓం శాంతిః ఓం శాంతిః ఓం శాంతిః "

ఈ మంత్రాన్ని 21 సార్లు ధ్యానిస్తే మెదడులో తరంగాలు మారి, ఎన్నో జబ్బులు కూడా నయమౌతాయని ఒక ధృఢాభిప్రాయం. ద్వాపర యుగంలో నరకాసురుడున్నట్లే కలియుగంలో ముఖ్యంగా మన చుపట్టుపట్లే చాలామంది నరకాసురులవలె ప్రవర్తిస్తారు. అందువల్ల ఒక చిన్న గేయం.

భారతదేశంలో పెరిగిన పెద్దయి
అమెరికాకి వలస రాగానే
భారతమాతను తూలనాడేవాడు
వాడునరుడా! లేక నరకాసురుడా!

ఆలయంలో దేవునికి దండం పెడ్తూ
కన్య కనబడగానే కన్నుగొట్టే
పెద్దలముందు వినయం జూపే ధూర్తుడు
నరుడా! లేక నరకాసురుడా!

మగువ వెనుక పడే మగవాడు
మచ్చిక కాగానే వశంచేసుకొని
వివాహమనగానే పరారీ ఐనవాడు
నరుడా! లేక నరకాసురుడా!

ఎదురు పడితే కరచాలనం
వెనక విరగబడి వికటాట్టహాసం
వెన్నులో బాకు పొడిచే అధముడు
నరుడా! లేక నరకాసురుడా!

ఎలక్షన్ ముందు ఎక్కని గుమ్మంలేదు
గెలుపొందిన పిదప గిరకంతు లేదు
అటువంటి రాజకీయ నాయకుడు
నరుడా! లేక నరకాసురుడా!

వరద బాధితులపేర విరాళాలుగైకొని
నిర్దయతో ఖజానా నింపుకున్న జిత్తులమారి
నీకు బెబ్బెబ్బె, నీ అబ్బకు బెబ్బెబ్బె చెప్పేవాడు
నరుడా! లేక నరకాసురుడా!

హెచ్ ఒన్ వీసామీదొచ్చిన ఒక ఎఫ్.ఓ.బి.
పిజ్జాలమ్ముతూ, ఐ.టి కన్సల్టెంటునంటూ
మోసంచేసి మగువను చేపట్టిన మోసగాడు
నరుడా! లేక నరకాసురుడా!

ఊళ్ళోవారికి పెద్ద సంఘసంస్కర్త
ఇంట్లో ఇల్లాలిని క్రూరంగా చూసే భర్త
అటువంటి చమత్కారి ఐన రాజదూత
నరుడా! లేక నరకాసురుడా!

మానవజన్మనెత్తిన ఓ నరుడా!
మనస్సు స్వాధీనంలో పెట్టు పామరుడా!
మంచిచేసి ముమ్మందైనా మానవుడా!
ఉత్తమస్థాయికి చేరు నారాయణుడా!

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

# DR. VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board Certified Pediatrician and Associate Professor of Pediatrics at UMDNJ

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

*Dedicated & Experienced Associates*
Dr. LOVELY MATHEW,
Dr. SHARADA GOWDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospitals |
| Edison: | John F Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg Regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and Evening Hours).*
*Sunday: 9 AM - 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian languages*

## నీ కోసం

ఎవని తనయవో నీవు
అల్లారు ముద్దుగా పెరిగి
వచ్చితి విటకు పరిణయపు పల్లకిలో
పిల్ల పాపలతోను, బాధ్యతల బరువుతో
ఎత్తు పల్లాలను, జీవితపు లోతులను
చవి చూసినావు, నివ్వెర పడినావు.
సేద తీరుటకునై
గమ్యంబు  వెదుకుతూ
చేపట్టినావు, గీత విచార సమితి.
తరచి చూడుము లోముఖంబుగ బాగ
కన్పించు అంబ, అంతర సమారాధ్య,
బయట వెదుకుదువేని
కనిపించగా రాదు సుదుర్లభ గాన
అమ్మ బాహ్యామందు  కాంచ లేవు.
ధ్యానమందు మునులు గాంచు
సత్యంబిదియె,  అత్మ దర్శనమందు
విదులు  తెలియు.
భాస్కరుని కాంతి పుంజము
నీపై ప్రతిబించగ
గీతా, నీ గీతాధ్యయనం
గమ్యమును గాంచు మమ్మ
శ్రీహరి కృపతో.

– రాధిక శాస్త్రి, Upper Macungie, PA


50 FEDERAL RESERVE NOTE 50

OFF 100% GUARANTEE SATISFACTION OFF

*Call George, to discuss your invitation needs*

1-800-207-7063

TAKE
$50.00
OFF
Any Order of
Invitations
*over $275.00*



Our New Collection of
Personalized Invitations,
Stationery and
Accessories are Here
- *Weddings*
- *Graduations*
- *Bridal Showers*
- *Birth Announcements*
- *Birthday Parties*
- *First Communions*
- *Bar Mitzvahs*
- *Holiday Cards*
- *and so much more...*

*We're always open - visit us on the web:*
www.personalizedprinting.biz email: gpp107@comcast.net
PERSONALIZED PRINTING


# TELUGU FINE ARTS SOCIETY

(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION : CORP. NO: 0100217288)
6, Lake Shore Drive, Parsippany, 07054, Phone : (973) 335-7671

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH

ADDRESS: __________ Number Street Apt#
__________ City State/Zip code

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any obligation to publish my name / spouse's name / children's names / children's ages / date of birth / address / phone number / e-mail / my occupation / spouse's occupation in TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL $35/YEAR
(CANADIAN MEMBERS ADD US $50 FOR LIFE AND US $10 FOR ANNUAL)

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, c/o, Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550.
Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail, which normally takes about 2-3 weeks before it reaches the addressee. **US Post Office do not redirect bulk mail.** When it is returned to us, it costs $ 0.75each time. **Please send us your new address every time you move promptly.**

Effective Date:
Name:
New Address: Street:
City, State, Zip:
Phone & E-Mail:
Old Address: Street:
City, State, Zip:

Mail to: TFAS c/o, Dr. Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550. Your cooperation is appreciated.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

## DR. SABITHA B SUNDARESH MDS, DDS

**652 GROVE AVE**
**EDISON NJ 08820**
**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

**Aravind Doshi, M.D.**
(Gujarati & Hindi)

**Aparna Chandrasekaran, M.D.**
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

## Philanthropic Project Sponsorship Through TFAS

TFAS encourages its members to sponsor worthy and needy projects by non-profit organizations in India or in USA. Funds donated to TFAS for this purpose are tax-exempt. Since the inception and formalization of this concept in May 2004 by the current Board of Trustees, a number of TFAS members have taken advantage of this cost-effective and convenient approach to sponsor and help support philanthropic projects in Andhra Pradesh and other places in India. The following are some of the many projects actively sponsored and supported under TFAS stewardship:

- Digitalization of Telugu Literary titles
- Adoption of a needy village and improvement of high school facilities
- Supporting the life and education of young girls who are poor and needy
- Adoption of Tsunami-orphaned children
- Supporting the education of orphaned girls through high school

TFAS is a New Jersey, USA based not-for-profit organization dedicated to promote Telugu cultural heritage and literature since 1984 (Corp. No. 0100217288, TAX ID#: 222-2534-166). It is our sincere hope that our members undertake philanthropic projects, and TFAS is here to encourage and help support such endeavors. Additional details regarding project sponsorship along with the Project Sponsorship Form can be found at our website, WWW.TFAS.NET. For additional details please consult Dr. Ramakrishna Seethala, President-TFAS.

## నీవు ఊరెళ్ళినపుడు

ఏర్‌పోర్ట్ లో వీడుకోలు పలికి నీవు విమానమెక్కగానే
మన కిటికీ ప్రక్కన ఏపుగా పెరిగిన మాగ్నోలియా నీడలలో ,
ఇన్నేళ్ళుగా దాక్కున్న ఒంటరితనం
రెక్కలు చాచిన పావురమై నా భుజాల మీద వాలుతుంది.

నిన్నటిదాకా అహ్లాదంగా పలుకరించిన చెట్టు చేమా
ఇప్పుడు నీరసంగా దిగులుకళ్ళతో
దారి ప్రక్కన మౌనంగా నిలబడ్డాయి

సీసపు దిమ్మల భారం తో వంగిపోయినట్లు
ఈ రోజు నెమ్మదిగా నడుస్తోంది.
మేజాబల్ల మీద నక్షత్రపు కళ్ళతో మెరిసే గడియారం
ఘనీభవించిన కాలాన్ని కదల్చటానికి ప్రయత్నం చేసి చేసి అలసి
పోతుంది.

అలవాటైన నులివెచ్చని అసరా కోసం
నిద్రలోనే కాక మెలకువ లోనూ వెతికినట్లు
శబ్దంలోనే కాక నిశ్శబ్దంలోనూ స్వాంతననిచ్చే నీ సామీప్యం కోసం
నేను కూడా అప్రయత్నంగా వెతుకుతూ ఉంటాను.
అయితేనేం?
మళ్ళీ తిరిగివచ్చేవరకూ నీవు
నా జడలో చిక్కుకున్న జ్ఞాపకాల జాజిదండై
పరిమళిస్తూ ఉంటావు.

- వైదేహి శశిధర్

## కొయ్యదుంగలు

కంకర రాళ్ళఒత్తిడి
వంకర తేలాం..
పట్టాలను మోసిమోసి,
ఎట్టాగో చివరికి-
బయటపడ్డాం!
బయల్దేరివెళ్ళే ప్రతి
రైలు అడుటుకు
ఉలికిపడతాం!

- తమ్మినేని యదుకుల భూషణ్

## పురాణాల్లో పిట్టకథలు:
## హనుమంతుడి ముందా కుప్పిగంతులు?

- కాశీనాధుని రాధ

ఇది రామాయణం నాటి కథ. రాములవారు రావణ సంహారంచేసి సీతామ్మవారితో కలిసి అయోధ్యకు బయలుదేరుతుంటే, వానరరాజు సుగ్రీవుడు "రామా! నీవు సీతామ్మవారితో కిష్కింధకు వచ్చి మా ఆథిత్యం స్వీకరించాలి అని ప్రార్ధించాడు. తనకి అంత సాయం చేసిన మిత్రుడి మాటని కాదనలేక రాముడు సరేనన్నాడు.

సరే ఇక కిష్కింధలో సీతారాముల గౌరవార్ధం విందొకటి ఏర్పాటు చేసారు. ఇంకా వడ్డనలు జరుగుతున్నాయి కదా అని రాములవారు, సుగ్రీవుడు మొదలైన వారితో బాతాఖానీ వేసుకున్నారు. మరి ఇక్కడ భోజనశాలలో ఏవైందయ్యా అంటే... విస్తళ్ళు పరిచారు, వానరులంతా వయసు వారీగా వరుసలో కూర్చున్నారు. వడ్డనలు మొదలయ్యాయి. శాఖాచరులు కదా అందినవన్నీ పట్టుకొచ్చినట్టున్నారు రకరకాల పళ్ళూ, కాయలూ... అందులో ఒక చిన్నకోతి విస్తట్లోని ఉస్తికాయని తుడిమదగ్గర పట్టుకుని ఒక్క నొక్కు నొక్కింది. అంతే పుసుక్కున అందులోంచి విత్తనం ఎగిరి తిరిగి విస్తట్లో పడింది. దాన్ని చూసి కోతిపిల్ల ఓసినీ ఇంతున్న నువ్వే అంతెత్తు ఎగిరితే నేనేం తక్కువ అని ఒక్క గంతు గెంతింది. దాన్ని చూసి దాని ప్రక్క కోతి, దాన్ని చూసి దాని ప్రక్కది, దాన్ని చూసి తరవాతది ఇలా చైన్ రెయక్షన్ లాగా సాగిపోయాయి కుప్పిగంతులు. మరి వరుసలో చివర్న ఎవరు కూర్చున్నారూ? సాక్షాత్తూ హనుమంతుల వారు. ఓరి క్షురకుంకల్లారా సముద్రాన్ని అవలీలగా దాటిన నాదగ్గరా మీకుప్పిగంతులు అంటూ పైకి లేచాడు...అంతే అవతల మాట్లాడుకుంటున్న రాములవారు తదితరులు ఆకాశంలోకి తారాజువ్వలా పైకి వెళ్ళింది ఏవిటా అని ఆశ్చర్యపోతూ చూసారు. నానా కంగాళీగా తయారైన భోజనశాలని శుభ్రం చేసి మళ్ళీ వడ్డనలు మొదలెట్టే సరికి నీరసాలొచ్చి సొమ్మసిల్లారనుకోండి అది వేరే సంగతి.

నైజగుణం అనేది ఎప్పుడో ఒకప్పుడు బయట పడక మానదు. పెద్దదైనా చిన్నదైనా కోతి కోతే కదా.. అనిపించాడు రామభక్తుడు హనుమానుడు.

# పోతన భాగవతంలో సంగీత ధార - నాదోపాసన నిష్ఠిత తత్త్వం

శొంఠి శారదా పూర్ణ

పోతనా మాత్యుడు వాఙ్మయ రహస్యవేత్త . ఈయన గారి ఈశక్తికి తోడు' స్వతంత్ర శీలతా లక్షణము' . రసపోషణ యందు ఆరితేరిన వాడు . అటు పైన రమ్య రస భావ ప్లావిత హృదయుడు . భక్తి ఈయనగారి జీవ లక్షణం . పరమార్థాకాంక్షి . ఈకవి ప్రతిభా క్షేత్రం నుండి చీల్చుకు వచ్చిన జీవచ్ఛక్తికి సాకార రూపం శ్రీమద్భాగవతం .

భాగవత రచనా కాల నిరూపణం, కర్తృత్వ విషయాలని గూర్చిన విశ్లేషణ అప్రస్తుతమే అయినా రెండు అంశాలు ప్రస్తావించక తప్పదు. మొదటిది ఈయనగారు 14-15 శతాబ్దాల మధ్య కాలంలో జీవించి ఉన్నాడన్న విషయం . రెండవది భాగవత రచన ' పోతన - గంగన - సింగన - నారయ ' లచే సాగినా ప్రస్తుత ప్రసంగాంశం లో ప్రస్తావించిన సీస పద్యం పోతన గారు తెనిగించిన భాగవత భాగం లోనిదే నన్న విషయం .

మొట్టమొదటి భాగవత పురాణ ముద్రణ 1848 వ సంవత్సరంలో జరిగింది . కొత్తపల్లి , కల్లూరి, నేలటూరి, నిడదవోలు, విశ్వనాథ ప్రభృతులెందరో విశేషంగా పరిశోధన చేసి చారిత్రికాంశా లనెన్నిటినో వెలుగులోనికి తెచ్చిన విషయం సువిదితం.

మానవ జీవనానికి సంబంధించిన సంగీత సాహిత్య సంప్రదాయాల రెంటినీ సమగ్రంగా , సంపూర్ణంగా , అనుపమానంగా తన రచనలో చూపిన కవి పోతన . భక్తి మార్గంలో ప్రయాణం చేసిన జ్ఞాన పథ విహారి .

పోతన గారు భాగవత కథ పాడుకున్నారు . కథని మనకి చెబుతూనే , సమ్మోహ పరుస్తూనే తాను నిలువునా భగవంతునిలో లీనం కాగలట్టి వాడు. పోతన భాగవతం చెబుతున్న వేళలో తనలో తానులేడు . పలికించెడి వారు వేరొక రున్నారన్నాడు . తాను పరమ ముగ్ధుడు .

అయితే పోతన గారి రచనలో ఏంజరుగుతోందనే విషయం పరిశీలించా లన్నదే ఉపన్యాసాంశంలో ప్రధాన విషయం. పైన చెప్పుకున్న ఉభయ సంప్రదాయాలూ వీరి రచనా విధానంలో దేన్ని ఆశ్రయించుకుని ఉన్నాయో తెలియడమే ఉద్దేశం .

శబ్దం రెండు విధాలుగా మనకి అర్థాన్ని స్ఫురింప జేస్తుంది . మొదటిది వాక్కు. రెండవ విషయం శబ్దాన్నాశ్రయించుకుని ఒక నాద గుణం ఉంటుంది . నిజానికి నాద విన్యాసం వల్లనే శబ్దం ప్రభవిస్తుంది . అంటే ప్రకటిత మవుతున్న శబ్దాన్ననుసరించి అర్థం ఉన్నా నాద విన్యాసం వలన వాగ్గతార్థం అనుభవంలోకి వస్తుంది . పోతన గారు శబ్దంలోని నాద గుణం మీద తన పనితన మంతా చూపారు. అక్షర స్వరూపం, అక్షర శక్తి , అక్షర రమ్యత ఆమూలాగ్రంగా తెలిసిన వాడీయన అనడానికిదే నిదర్శనం . అక్షర లక్షణం 'నాద సుఖం ' అన్న ఎఱిక గల భావుకుడీయన. ఈ అక్షరారంభం అంతర్జగత్తులో ! భావం మనో జగత్తులో ప్రతీయ మాన మవుతూంటే భాష శబ్దార్థాలతో బాహిర జగత్తులో విస్తార మవుతుంది . మనసుకి ఒక లక్షణం ఉంది . అది ' సౌందర్య జిజ్ఞాస' . పోతన రచన లోని రహస్యమంతా ఈలక్షణం మీద నిలబడి ఉంది.

ఈ సౌందర్య జిజ్ఞాస మానవ హృదయాంతర్గత శక్తి . ఒక చైతన్యం . ఇది ' ఊహ ' కీ ' వాక్కు ' కీ మధ్య ఒద్దికగా ఉంటుంది . సమాధి స్థితి నుండి ఇవతలకి వచ్చేటప్పటికి వ్యవహార మవుతుంది . ఆ వ్యవహారం పరమ సమ్మోహనంగా ఉంటుంది . ఇది జరగడాని కాధారం ఊహ కీ వాక్కుకీ మధ్య జరిగే ' రమణం ' . ఇది ఒక జీవ లక్షణం. వ్యక్త దశలో అనేక రూపాలతో ద్యోతమాన మవుతుంది . ఒకప్పుడు సౌందర్య జ్ఞానంగా , వేరొక వేళలో ప్రతిభగా , మరొక వేళలో పరమేశ్వర భావంగా , వేరొక వేళలో రతి పర్యవసిత శృంగార భావంగా , మరి కొన్ని వేళల్లో విశ్వ దర్శన కారకంగా భాసిస్తుంది . ఈ అన్నింటికీ ఆధార పీఠం మనసు. ఈ లక్షణం ఉన్న చోట పరమ ప్రియమైన ' రస స్పర్శ ' కీ , ' రస సిద్ధి ' కీ , రస దర్శనం జరిగే వీలు కీ అవకాశం ఎక్కువ . స్పందనకి ఏర్పాటు ఇదే ! సు వ్యక్త స్థితికి ఆలంబన కూడా ఇదే !

మనసు , బుద్ధి , ఆత్మ అని మనం దేనిని భావిస్తున్నామో , ఆ భావనకి ఏ శక్తి మూల కారణంగా ఉందో , స్వచ్ఛమైన నిసర్గమైన ఆశక్తి ని ఒరుసుకు ఉండే ది సౌందర్య జ్ఞానం. బహిరాగమన వేళలో నాదవిన్యాసంగా ప్రకటన పొందుతుంది . సౌందర్య తత్త్వం విషయ సంబంధి కాదు. వస్తు సంబంధి కాదు . పదార్థ సంబంధి కాదు. వ్యక్తి సంబంధి కాదు . ఈ లక్షణానికి ఉప లక్షణం ' సచ్చిదానందం ' . నాదానికున్న ఈ సౌందర్య లక్షణం వలన ఏ ఊహ వాక్కుగా వ్యక్తమైనా పరమాహ్లాదంగా , రస ప్లావితంగా , హృదయ రంజకంగా , సౌందర్యం ప్రోగు పడ్డట్టుగా , ఆనందం కరుడు కట్టినట్టుగా అను భూతికి అందుతుంది.

పతితల మనసులు అనుభూతి దశలో ఎక్కువ కాలం నిలుస్తాయి .ఊహల నిడివి పెరుగుతుంది ఆలోచన సాగుతుంది . పరంపర సిద్ధాంతాలూ , తర్క వితర్కాలూ ప్రక్కలకి ఒదిగి నిలబడి పోతాయి . సౌందర్యం ఒకానొక ' ప్రీతి '. చూచే వ్యక్తి కాదు . చూస్తున్న వస్తువు కాదు . చూడడం కాదు. సానుకూల వాతావరణంలో ఈ ద్రవీభూత గుణం దేదీప్యమానమై , అంతరంగమంతా మెత్తనై , స్వాదువై , 'ప్రతిభ ' ప్రాణాలతో పైకి వచ్చి ' కళ ' గా ప్రకటిత మవుతుంది .

అంటే ' విషయ నిష్ఠం కాని ఒకానొక ఇష్టం ' ప్రీతి . అదే సౌందర్యం ! ఈ లక్షణాన్ని మనం ' అందం ' అని వ్యవహరిస్తున్నాం ! అక్షర బద్ధమైన నాద శక్తిలో అంతర్గతమై ఉంటుంది . పోతన గారు తాను ప్రయోగించిన ఏ ఒక్క శబ్దంలోనూ , ఏ ఒక్క అక్షరంలోనూ 'నాద విన్యాసం ' ఇవ్వగల 'కాకువు' ను వదులుకోలేదు . భాగవతమంతా మాధుర్యాన్నీ , ఊయల ఊపునీ వెంట పెట్టుకుని అక్షర చిత్రాలు బాహిర మయ్యాయి . వీరి కవిత్వంలో ' నాద పరిధి ' ' అర్థ పరిధి ' ' శబ్ద పరిధి ' అన్న త్రిపుటి ఒకటిగా ఏక వర్తులమై ఒకే గోళంలో ఇమిడి అక్షరనాదంతో సారస్వత సంపదగా నిలిచింది. సాహిత్య భావ రసికత్వం , సంగీత సంయోజన సౌలభ్యం , రెంటినీ సమీక్షించ ' అవకాశం ' , అలౌకిక రసానందం పొందగల ' వీలు ' తన రచనలో ఏర్పాటు చేసిన పరమ భావుక హృదయుడాయన .

భాగవతంలో ఈ నాద బిందు కళా లక్షణం సహృదయునికి అపురూప దర్శనాన్ని అడుగడుగునా కల్గిస్తుంది. రమణీయోదాత్త దర్శనం పునః పునః కల్గించే నాద విన్యాసం , శబ్ద ప్రయోగం పోతన గారి జన్మ లక్షణం అని చెప్ప అన్ని పద్యాలూ ఆధారమే ! చేతాన్ని స్పృశిస్తూనే ఆత్మ చైతన్యాన్ని జాగృతం చేసేట్టివి .

(మిగిలినది వచ్చేసంచికలో)

# Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

| | | | |
|---|---|---|---|
| *Free Prenatal Consult* | *Well Visits* | *Immunizations* | *Sick Visits* |
| *School Physicals* | *Sports Physicals* | *Travel Vaccines* | |

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

**FOR OLD FASHIONED DEDICATION AND SERVICE...**



**Sujani Murthy**
Sales Associate
International President's Circle

This is the best time to be
**MOVING UP** in your life!
**OWNERSHIP OF A HOME IS A GREAT AMERICAN TRADITION & STILL THE BEST INVESTMENT!**

I specialize in all areas of New Jersey and I can provide assistance anywhere in the USA, including school reports, new construction, resale information, and relocation packages.

Call me today for all of your real estate needs. You can reach me at (609) 750-4127 (Direct) or (609) 275-9114 (Evenings) or you can also reach me by e-mail at SujaniMurthy@Hotmail.com

I look forward to hearing from you.

**Office: (609) 799-8181 ~ Direct: (609) 750-4127**
www.ColdwellBankerMoves.com/Sujani.Murthy

©2003 Coldwell Banker Real Estate Corporation. Coldwell Banker® is a registered trademark of Coldwell Banker Corporation. An Equal Opportunity Company. Equal Housing Opportunity. Owned and operated by NRT Incorporated.

COLDWELL BANKER
RESIDENTIAL BROKERAGE

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**<u>Our Services Include</u>**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**

**Emergencies seen promptly**

Convenient Hours

Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

# *Shanthi Travel, Inc,*

194 DIAMOND BRIDGE AVE., HAWTHORNE, NEW JERSEY 07506
973-423-4444
Fax: 973-423-4459

**Shanthitravel@yahoo.com**

AMERICAN EXPRESS
**Travel Services**
Representative

SATYAM SRIKONDA, PRESIDENT

**Authorized Ticket Agent for All Major Airlines to India, Europe, Asia and anywhere worldwide.**

Full Service Cruise, Tours & Travel Service Office Part of American Express Travel Network of 1700 Travel Offices worldwide offering personalized attention

* Professional planning from beginning to end
- FEE-FREE AMERICAN EXPRESS TRAVELERS CHEQUES
- Comes with free passport and credit card replacement Assistance.
  Ask us about additional Benefits and special prices available for booking tours and cruises for American Expresss Cardholders.
  Experienced Travel Counselors to plan, assist and Help for Group Travel for Families,Reunions and Continuting Education Programs.

Hours: Monday-Friday – 10 AM – 5 PM
Saturday -- 10 AM – 12 Noon
FOR EMERGENCIES PLEASE CALL:
973-423-4444 ANY TIME.